


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 289, పేజీలు - 08




సోమవారం, ఏప్రిల్ 6, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం కోర్టులు

## - రాజేంద్రనగర్ లో తెలంగాణ హైకోర్టు జోన్ 2 భవనానికి శంకుస్థాపన

- సుప్రీం కోర్ట్ సీజెఐ జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా కార్యక్రమం
- ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కొత్త భవనం నిలుస్తుందన్న సీఎం రేవంత్
- 2027 డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో న్యాయవ్యవస్థ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్–II నివాస భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్.వి. భట్టి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం తన జీవితంలో ఒక అరుదైన, గౌరవప్రదమైన రోజు అని పేర్కొన్నారు.

### న్యాయ దేవాలయం.. అన్నింటికంటే ఒక పవిత్ర కార్యం

భారత్‌లో దేవాలయం, మసీదు, చర్చి లేదా గురుద్వారా నిర్మించడం ఎంత గొప్ప విషయమో, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంతకంటే గొప్ప విషయమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. న్యాయం కోసం ప్రాంగణాన్ని సృష్టించడం అంటే అన్ని మతాల ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్లేనని ఆయన పేర్కొన్నారు. దేశంలోని అగ్రశ్రేణి న్యాయ మేధావుల సమక్షంలో ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తన జీవితంలో లభించిన అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు.

### ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం కోర్టులు

సాధారణ పౌరుడికి న్యాయస్థానమే చివరి ఆశ అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టడం తమ ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నూతన హైకోర్టు కేవలం ఒక భవనం కాదు, ఇది తెలంగాణ ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం. శాసన, కార్యనిర్వాహక, మరియు న్యాయ వ్యవస్థలు పరస్పర గౌరవంతో, సహకారంతో పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం

2లో..

# హిమంత దేశంలోనే అత్యంత అవినీతిపరుడు

## - అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటామన్న రాహుల్



**డిస్పూర్ (ప్రశ్న న్యూస్)**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిమంతను మోడీ, అమిత్ షా కంట్రోల్ చేస్తున్నారని, ఆయన అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడీని యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కంట్రోల్ చేసినట్టే అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మను మోడీ, అమిత్ షా కంట్రోల్ చేస్తున్నారని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. అదానీ కంపెనీ పేరును మోదానీ అని పెట్టాలని సెటైర్ వేశారు. అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ క్షమాపణలు కోరినా ఆయన్ను వదిలిపెట్టబోయేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాంలోని బిశ్వనాథ్ చరియాలీలో నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా అభివర్ణించిన ఆయన.. తాము అధికారంలోకి వచ్చాక ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.మోడీ, అమిత్ షా అండతో హిమంత అసోంలో 'ల్యాండ్ ఏటీఎం' సృష్టించారని రాహుల్ ఆరోపించారు. ప్రజల నుంచి భూములను లాక్కుని బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. దాదాపు 98,400 బిఘాల భూమిని మూడు కార్పొరేట్ సంస్థలకు ఇచ్చేశారని విమర్శించారు. కేవలం ముఖ్యమంత్రినే కాకుండా, ఆయన కుటుంబ సభ్యులపై ఉన్న అవినీతి ఆరోపణలపై కూడా విచారణ జరిపిస్తామని రాహుల్ పేర్కొన్నారు. ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ అస్సాం ప్రజలను ఏకం చేసేందుకు తన

2లో..

# కార్మికులపై ఎంక్వైరీ కాదు..

## మీ అవినీతిపై విచారణ జరపండి

### - సింగరేణి విముక్తి కోసం ఉద్యమిస్తామన్న కవిత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సింగరేణి సంస్థను, కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు మరో చారిత్రాత్మక ఉద్యమానికి సిద్ధమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 'సేవ్ సింగరేణి' పేరుతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సింగరేణిలో జరుగుతున్న పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీరుపై ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కార్మికుల వారసులకు ఇచ్చే డిపెండెంట్ ఉద్యోగాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణ జరిపిస్తామన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలను కవిత తప్పుబట్టారు. భట్టిపై కాస్త గౌరవం ఉండేదని అసెంబ్లీలో ఆయన మాట్లాడిన ఈ మాటలతో అది పూర్తిగా పోయిందన్నారు. గత ప్రభుత్వ పాలసీ ప్రకారం 20 వేల మందికి ఉద్యోగాలిచ్చి వారి కుటుంబాలకు భరోసా కల్పించామని ఇప్పుడు వారిపై విచారణ జరపడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికుల నియామకాలపై కాదని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై ఎంక్వైరీ జరిపించాలని ఆమె సవాల్ విసిరారు. సింగరేణి కార్మికులతో పెట్టుకున్న ఏ నాయకుడూ బాగుపడలేదని, వారి కష్టాలను అవమానించవద్దని హెచ్చరించారు.సింగరేణిలో జరుగుతున్న భారీ కుంభకోణాలను కవిత ఈ సందర్భంగా ఎండగట్టారు. రాజస్థాన్‌లో సోలార్ ఒప్పందం, అల్ట్ మిన్ అనే చిన్న సంస్థతో కుదుర్చుకున్న లిథియం రిఫైనరీ ఒప్పందాల్లో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. కేవలం రూ. 27 లక్షల ఆదాయం ఉన్న సంస్థతో రూ. 2250 కోట్ల ఒప్పందం ఎలా చేసుకుంటారని ఆమె ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుల వెనుక ఉన్న వారి పేర్లను బయటపెట్టాలని డిమాండ్ చేస్తూ దీనిపై తాము అధికారికంగా లేఖ రాస్తామని స్పష్టం చేశారు. అలాగే డీజిల్ కుంభకోణం, నిబంధనల ఉల్లంఘనల

2లో..

# ఇంట్లో కుస్తీ - బయట దోస్తీ

### - కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల తీరుపై అమిత్ షా ఫైర్




తిరువనంతపురం (ప్రశ్న న్యూస్) కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. బీజేపీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా ఎర్నాకుళంలో జరిగిన భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొన్నారు. కేరళలో దశాబ్దాలుగా మారుతూ వస్తున్న ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పాలనలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అమిత్ షా పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు కేరళ వెలుపల దోస్తీ చేస్తూ, రాష్ట్రంలో మాత్రం ప్రజలను మభ్యపెట్టడానికి కుస్తీ పడుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ రెండు కూటములు క్రమంగా క్షీణిస్తున్నాయని, కేరళ అభివృద్ధి కేవలం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయేతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. కేరళలోని సున్నితమైన అంశాలను ప్రస్తావిస్తూ, శబరిమల అయ్యప్ప దేవాలయం విషయంలో

2లో..

# నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

## - ప్రకటించిన సీఎం చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, రాబోయే 100 రోజుల ప్రణాళికపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభ సూచికగా, సీఎం చంద్రబాబు నేడు తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు.

### - 100 రోజుల కార్యాచరణ.. సాగునీటి సంఘాలకు కీలక బాధ్యతలు

నీటి భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ వారికి కీలక బాధ్యతలు అప్పగించారు. "ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలి, ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి, భూగర్భ జలాలను పెంచాలి" అనే నినాదంతో ఈ

2లో..

# ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి

### - అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ

### - పార్లమెంటులో బిల్లు పెట్టాలని మంత్రి డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖమ్మం జిల్లా భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉండి.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్పాక, కన్నాయిగూడెం గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలనే డిమాండ్ మళ్లీ ఊపందుకుంది. ఈ మేరకు తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి, పాలనా సౌలభ్యానికి ఈ గ్రామాలు

2లో..

# కబ్జాదారుల కుట్రలను నమ్మవద్దు

- యూఎల్‌సీ భూముల్లోని ఇళ్లు, ఖాళీ ప్లాట్లపై పుకార్లు నమ్మొద్దు
- నివాసాలే కాదు ప్లాట్లున్నా వాటి జోలికి హైడ్రా వెళ్లదు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని యూఎల్‌సీ(అర్బన్ ల్యాండ్ సీలింగ్) భూముల్లోని పాత లేఔట్లలో ఇళ్లనే కాదు ఖాళీ ప్లాట్లు ఉన్నా వాటి జోలికి హైడ్రా వెళ్లదని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. యూఎల్‌సీ భూముల్లోని పాత లే అవుట్లలో రెగ్యులరైజ్ కాని ఖాళీ ప్లాట్లపై హైడ్రా చర్యలుండవని స్పష్టంగా

2లో..

# తెలుగు రాష్ట్రాల మధ్య వేగవంతమైన ప్రయాణం

### - అందుబాటులోకి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే

### - 15 రోజులు ఉచిత ప్రయాణం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించేవారికి తీపి కబురు. ఖమ్మం జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని దేవరపల్లి వరకు అత్యంత ఆధునికంగా నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ఇప్పుడు వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. ఈ రహదారిపై ప్రస్తుతం వాహనాల రద్దీ క్రమేపీ పెరుగుతోంది. ఇటీవల ఖమ్మం

2లో..

# కడప జిల్లాలో కాలి బూడిదైన ఆర్టీసీ బస్సు

- విద్యుత్ వైర్లు తగలడంతో చెలరేగిన మంటలు
- డ్రైవర్ చాకచక్యం, సురక్షితంగా 21 మంది
- ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన బస్సు

2లో..



# నాదర్‌గుల్‌లో భూమిపై కాంగ్రెస్ పెద్దల కన్ను

## - హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులు, బలహీన వర్గాల భూములను అధికార పార్టీ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారు. ఒకవైపు పారిశ్రామికవేత్తల ముసుగులో, మరోవైపు కబ్జాల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక భూ కుంభకోణాలకు పాల్పడుతోంది'అని మాజీమంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. 'నాదర్‌గుల్‌లోని సర్వే నంబర్ 613 (కొత్త సర్వే నంబర్ 119) లో ఉన్న 373 ఎకరాల భూమిలో 7 వేల కోట్ల రూపాయల భారీ స్కాం జరుగుతోంది. ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దలు,మంత్రులు ఉన్నారు. రక్షకులే భక్షకులుగా మారారు'అని మాజీమంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు.తెలంగాణ భవన్‌లో ఆదివారం మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాదారులను అరెస్ట్ చేసి రైతులను భూముల్లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు.

### రూ.7వేల కోట్ల విలువైన భూమిపై కాంగ్రెస్ పెద్దల కన్ను

'నాదర్‌గుల్‌లో రూ.7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు గద్దల్లా

2లో..

## ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం కోర్టులు

పరిఢవిల్లుతుందని ఆయన నొక్కి చెప్పారు. రాబోయే 100 సంవత్సరాల పాటు పేదలు, బలహీనులు, అణగారిన వర్గాల వారు తమ సమస్యలు వినిపించుకునే వేదికగా ఈ న్యాయ మందిరం నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### అత్యున్నత మౌలిక సదుపాయాలు - లక్ష్యం 2027

2023 డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న మొదటి నిర్ణయాల్లో కొత్త హైకోర్టు నిర్మాణం ఒకటని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇందుకోసం రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించామని, జోన్-1 పనులు ఇప్పటికే వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నేడు జోన్-2 నివాస భవనాలకు శంకుస్థాపన జరిగిందని, ఈ ప్రాజెక్టు మొత్తాన్ని డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వివరించారు. కేవలం హైకోర్టు మాత్రమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా 49 కోర్టులు, నివాస సముదాయాల కోసం కొత్త ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## హిమంత దేశంలోనే అత్యంత అవినీతిపరుడు

జీవితాంతం కృషి చేశారని, కాంగ్రెస్ సిద్ధాంతం కూడా అదేనని రాహుల్ అన్నారు. బీజేపీ సమాజంలో విద్వేషాన్ని పంపుతోందని, కాంగ్రెస్ మాత్రం ప్రేమను పంచుతుందని తెలిపారు. అస్సాంను ఢిల్లీ నుంచి పాలించాలని బీజేపీ చూస్తోందని, కానీ అధికారాన్ని వికేంద్రీకరించాలని కాంగ్రెస్ నమ్ముతోందన్నారు. రాహుల్ గాంధీ విమర్శలు రాజకీయంగా వేడిని రాజేశాయి. రాబోయే ఎన్నికల్లో ఈ వ్యాఖ్యలు ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి. కాంగ్రెస్ పార్టీ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉంది.

## నీటి సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేసి సాగునీటి సంఘాలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. నీటి భద్రతను సాధిస్తే మిగిలిన అన్ని రంగాల్లో అభివృద్ధి దానంతట అదే సాధ్యమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

### పక్కా ప్రణాళికతో పనులు.. జులై 14 డెడ్‌లైన్

ఈ 100 రోజుల కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించారు.ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు: చేపట్టాల్సిన పనుల గుర్తింపు.ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు: గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు. ఏప్రిల్ 21 నుంచి జులై 9 వరకు: క్షేత్రస్థాయిలో పనుల అమలు.జులై 10 నుంచి జులై 14 వరకు: పూర్తి చేసిన పనులపై నివేదికల సమర్పణ. ఈ షెడ్యూల్ ప్రకారం 'మిషన్ అప్రోచ్'తో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సీఎం అధికారులకు, సాగునీటి సంఘాల సభ్యులకు సూచించారు.

### అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో.. భూగర్భ జలాల పెంపే లక్ష్యం

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపులో అన్నమయ్య జిల్లా సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. 'జలధార' పేరుతో ఆ జిల్లాలో చేపట్టిన చర్యలు అద్భుత ఫలితాలనిచ్చాయని, స్థానిక జలవనరులను వినియోగించుకుని, చెరువులను నింపి భూగర్భ జలాలను గణనీయంగా పెంచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 8.7 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలను, కనీసం 1.5 మీటర్ల మేర పైకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులోనే భూగర్భ జలాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

### పూడికతీత నుంచి వాటర్ బడ్జెట్ వరకు.. చేయాల్సిన పనులివే

ఈ 100 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫీడర్ ఛానెళ్లను శుభ్రం చేయడం, చెరువులు, కాల్వల్లో పూడిక తీయడం, గుర్రపు డెక్కను తొలగించడం వంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, వరద ముంపును కూడా అరికట్టవచ్చని తెలిపారు. అవసరమైన చోట చెక్ డ్యాంలకు మరమ్మతులు చేయడం, కొత్త నిర్మాణాలు చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా, ప్రతి సాగునీటి సంఘం తమ పరిధిలో 'వాటర్ బడ్జెట్' తయారు చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత, అవసరాలపై స్పష్టమైన అంచనాతో ముందుకు సాగాలన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని కోరారు.

### కరవు రహిత రాష్ట్రమే ధ్యేయం.. ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి

కొద్దిపాటి శ్రద్ధ పెడితే రాష్ట్రంలో నీటి సమస్యను అధిగమించి, కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారని, కానీ హార్టికల్చర్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలో ప్రారంభించిన హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులతో పాటు, నేడు పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. గతేడాది (2024 మే నుంచి 2025 మే వరకు) ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు 2.20 మీటర్ల మేర పెరిగాయని, అంటే సుమారు 200 టీఎంసీల నీటిని అదనంగా భూమిలో ఇంకించగలిగామని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ 100 రోజుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇంట్లో కుస్తీ - బయట దోస్తీ

కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరించిన తీరును అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. దేవాలయంలో జరిగిన బంగారు ఆభరణాల చోరీ వ్యవహారంలో నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని, భక్తుల మనోభావాలను ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం భక్తుల పక్షాన ఉంటుందని, దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు.

అలాగే కేంద్ర పథకాలకు పేర్లు మార్చి తమవిగా ప్రచారం చేసుకుంటున్న ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీరును ఆయన ఎండగట్టారు.ఈ సభలో అమిత్ షాతో పాటు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఆంధ్రప్రదేశ్ బీజేపీ సీనియర్ నేత , జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అమిత్ షాకు ఘనస్వాగతం పలికిన విష్ణువర్ధన్ రెడ్డి, హోంమంత్రితో వేదిక పంచుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. కేరళలోని స్థానిక రాజకీయ పరిస్థితులు, ఎన్నికల ప్రచార సరళిపై అమిత్ షా ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. రాబోయే నాలుగు రోజులు ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని, ఇంటింటికీ వెళ్లి మోదీ ప్రభుత్వ విజయాలను వివరించాలని అమిత్ షా దిశానిర్దేశం చేసినట్లు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ బహిరంగ సభ ఎర్నాకుళం , పరిసర నియోజకవర్గాల్లో బీజే పీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా క్రైస్తవ, హిందూ ఓటర్లను ఆకట్టుకునేలా అమిత్ షా చేసిన ప్రసంగం వ్యూహాత్మకంగా ఉందని భావిస్తున్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పాలనల వల్ల కేరళ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని అమిత్ షా చేసిన వ్యాఖ్యానాలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ కింగ్ మేకర్ గా అవతరిస్తుందని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## కార్మికులపై ఎంక్వైరీ కాదు

వల్ల సంస్థకు జరిగిన రూ. 1000 కోట్లకు పైగా నష్టంపై కాగ్ నివేదిక ఇచ్చిందని, ముందు వాటిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బాకీ ఉన్న రూ. 47 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కవిత కోరారు. బకాయిలు చెల్లించకపోవడం వల్ల కార్మికుల జీతాలకు, భద్రతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, ఇది ప్రాణాలతో చెలగాటం ఆడే రిస్క్ సెక్టార్ కాబట్టి దీనిపై తాను 2015లోనే పార్లమెంటులో మాట్లాడానని గుర్తు చేశారు. వైద్య పరీక్షల్లో పాసైన 350 మందికి వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

సింగరేణి అనేది తెలంగాణకు 'సిరులవేణి' అని కార్మికుల చెమట చిందించి లాభాలు తెస్తుంటే ప్రభుత్వం వారిని వేధిస్తోందని మండిపడ్డారు. హెచ్‌ఎంఎస్ చేపడుతున్న పోరాటానికి తెలంగాణ జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఫార్వర్డ్ బ్లాక్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ ప్రసాద్, పెద్ద సంఖ్యలో సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య వేగవంతమైన ప్రయాణం

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వైరా సమీపంలో ఈ రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం త్వరలోనే ఈ హైవేను అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం దేవరపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలు వైరా వద్ద ప్రధాన రహదారిలోకి చేరుకుంటుండగా ఇటు నుంచి ఏపీ వైపు వెళ్లే వాహనాలు వైరా నుంచే గ్రీన్‌ఫీల్డ్ హైవేలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ క్రమంలో వాహనదారులకు దారి విషయంలో అయోమయం లేకుండా ఉండేందుకు నేషనల్ హైవే అధికారులు వైరాలోని మధిర వెళ్లే మార్గంలో, వీఎం బంజర్ రింగ్‌సెంటర్ వద్ద సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ రహదారిపై మొదటి 15 రోజుల పాటు వాహనదారులు ఎటువంటి టోల్ రుసుము చెల్లించకుండా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ గడువు ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం టోల్ ప్లాజాల వద్ద ఫీజు వసూలు చేస్తారు. ఈ కొత్త రహదారి వల్ల ఏపీ, తెలంగాణ మధ్య రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది.

### భవిష్యత్తులో ఆరు లైన్లుగా విస్తరణ

ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రస్తుతం నాలుగు లైన్ల యాక్సెస్ కంట్రోల్ రహదారిగా నిర్మించినప్పటికీ భవిష్యత్తు అవసరాల కోసం దీనిని ఆరు లైన్లుగా విస్తరించేలా డిజైన్ చేశారు. వాహనాల భద్రత కోసం రహదారి పొడవునా బారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి 18 కిలోమీటర్లకు ఒక ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్‌ను, ప్రతి 5 కిలోమీటర్లకు అత్యవసర మీడియన్ ఓపెనింగ్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్రయాణికులు అత్యవసర సమయాల్లో 1033 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ మార్గంలో 10 ప్రధాన వంతెనలు, 295 కల్వర్టులు, 98 అండర్ పాసులతో పాటు ఏఐ సాంకేతికత కలిగిన సీసీ కెమెరాల నిఘా ఉంటుంది.ఈ రహదారి వల్ల ఖమ్మం జిల్లా ఆర్థికంగా ఊపందుకోనుంది. ముఖ్యంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద ఎగ్జిట్ ఇవ్వడం స్థానిక రైతులకు, వ్యాపారులకు గొప్ప అవకాశంగా మారింది. హైవే పొడవునా గిడ్డంగులు, లాజిస్టిక్ హబ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు మార్గం సుగమమైంది. సోలార్ విద్యుత్ వెలుగులు, హైటెక్ హంగులతో సిద్ధమైన ఈ కారిడార్ రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్య బంధాన్ని మరింత బలోపేతం చేయనుంది. హైదరాబాద్ నుంచి విశాఖకు తక్కువ సమయంలో చేరుకోవచ్చు. 80 కి.మీ జర్నీ తగ్గటమే కాకుండా రెండు గంటల సమయం కూడా ఆదా అవుతుంది.

## కడప జిల్లాలో కాలి బూడిదైన ఆర్టీసీ బస్సు

కడప (ప్రశ్న న్యూస్) కడప జిల్లా వేంపల్లి మండలంలో భారీ ప్రమాదం తృటిలో తప్పింది. వీరన్నగట్టుపల్లి సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు 11కేవీ విద్యుత్ తీగలకు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కదిరి డిపోకు చెందిన ఈ పల్లె వెలుగు బస్సు వేంపల్లి నుండి కదిరి వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు పైభాగం (టాప్) హైవోల్టేజ్ విద్యుత్ వైర్లకు తాకడంతో క్షణాల్లో మంటలు బస్సు మొత్తానికి వ్యాపించాయి.

### ప్రయాణికులు కేకలు వేయడంతో ఆగిన బస్సు

ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 21 మంది ప్రయాణికులు ఉన్నారని సమాచారం. అయితే బస్సు టాప్ మీద మంటలు రావడాన్ని గమనించిన ప్రయాణికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో, అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేశారు. ప్రయాణికులందరూ త్వరగా బస్సు నుండి కిందకు దిగిపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అందరూ సురక్షితంగా బయటపడటంతో ప్రయాణికులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

### మంటలు ఆర్పివేసిన ఫైర్ సిబ్బంది

అయితే, మంటలు తీవ్రరూపం దాల్చడంతో ఆర్టీసీ బస్సు కొంత సమయానికే పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఫైర్ సర్వీస్ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని కొంతసేపు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుత్ వైర్లు తక్కువ ఎత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే అప్రమత్తమై బస్సు నిలిపివేసి, అందరూ కిందకు దిగడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఆ హైవోల్టేజ్ హైటెన్షన్ వైర్లను ఎత్తులోకి ఉండేలా చూడాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి

అత్యంత కీలకమని, వీటిని తెలంగాణలో కలపడం ద్వారానే స్థానిక గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన విలీన బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన కేంద్రాన్ని కోరారు.ఈ అంశం రెండ్రోజుల క్రితం రాజ్యసభలోనూ ప్రస్తావనకు వచ్చింది.

ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో తెలంగాణ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఉండాలని కోరుకున్న గిరిజనులను బలవంతంగా ఏపీలో కలిపారని ఆమె మండిపడ్డారు. విభజన హామీలైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎన్టీపీసీ వంటి అంశాల్లో కేంద్రం తెలంగాణకు మొండిచేయి చూపిస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ప్రయోజనాల కోసం విభజన చట్టాన్ని వాడుకుంటున్నారని తక్షణమే ఐదు గ్రామాలను తెలంగాణకు అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు. భద్రాచలం చుట్టూ ఉన్న ఈ గ్రామాలు భౌగోళికంగా, సామాజికంగా తెలంగాణతోనే ముడిపడి ఉన్నాయని గుర్తు చేశారు.కాగా, భద్రాచలం చుట్టుపక్కల ఉన్న ఐదు గ్రామాల విలీనం అంశం పదేళ్లుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రధాన వివాదంగా మారుతోంది. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల నిర్వహణ, నిర్మాణ సౌలభ్యం కోసం భద్రాచలం రెవెన్యూ డివిజన్‌లోని ఏడు మండలాలను కేంద్ర ప్రభుత్వం ఏపీలో కలిపింది.

ఈ క్రమంలోనే భద్రాచలం పట్టణానికి అత్యంత సమీపంలో ఉన్న గ్రామాలు కూడా ఏపీ పరిధిలోకి వెళ్లాయి. ప్రస్తుతం వివాదానికి కేంద్ర బిందువైన పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం వంటి గ్రామాలు భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉంటాయి.భౌగోళికంగా ఇవి భద్రాచలానికి అత్యంత దగ్గరగా ఉన్నప్పటికీ పరిపాలనాపరంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉండటంతో స్థానిక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న అవసరాల కోసం కూడా వీరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏపీ అధికారుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. అలాగే, భద్రాచలం ఆలయ విస్తరణకు, పట్టణ అభివృద్ధికి అవసరమైన భూమి ఈ గ్రామాల్లోనే ఉండటంతో తెలంగాణ ప్రభుత్వానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రేణుకా చౌదరి ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారు. పాలనా సౌలభ్యం కోసం, గిరిజనుల సామాజిక అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విలీన ప్రక్రియ జరిగితేనే భద్రాచలం పట్టణానికి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని వారు వాదిస్తున్నారు.

## కబ్జాదారుల కుట్రలనునమ్మవద్దు

పేర్కొంది. యూఎల్‌సీ భూముల్లో వెలసిన లే అవుట్లలో ఖాళీగా ఉన్న ప్లాట్లను హైడ్రా పేరు చెప్పి ఆక్రమించుకునేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వాటిని నమ్మవద్దని నగర ప్రజలను కోరింది. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి నివృత్తి చేసుకోవాలని సూచించింది. లే అవుట్ ప్రకారం రహదారులు, పార్కులు, ప్రజాఅవసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జా కాకుండా హైడ్రా కాపాడుతుందని స్పష్టం చేసింది. హైడ్రా ఏర్పడటానికి ముందు అంటే 19.7.2024 ముందు నివాసాలుంటే వాటిని కూల్చమని హైడ్రా ఇప్పటికే చాలాసార్లు స్పష్టం చేసిందని గుర్తు చేసింది.

ప్రభుత్వ నిర్ణయం మేరకు ఇదే విధానాన్ని కొనసాగిస్తూ వస్తోందని చెప్పారు. ఈ మధ్య కాలంలో శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని పలు యూఎల్‌సీ భూముల్లో వేసిన లే అవుట్లలో పార్కులు, రహదారులు, ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాల ఆక్రమణలను మాత్రమే హైడ్రా తొలగించిందన్నారు. కొండాపూర్ గ్రామంలోని రాజరాజేశ్వరనగర్, ఓయూ కాలనీ, రాఘవేంద్ర కాలనీలోని పార్కులు, ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాల ఆక్రమణలు తొలగింపే ఇందుకు నిదర్శనమని చెప్పారు. కూకట్‌పల్లి మండలం హైదర్‌నగర్‌లోని యూఎల్‌సీ భూముల్లో వెలసిన గోపాల్‌నగర్ లే అవుట్‌లో పార్కును కూడా ఇదే మాదిరి కాపాడిందని గుర్తు చేశారు. యూఎల్‌సీ భూముల్లోని లే అవుట్‌లో రెగ్యులరైజ్ కాని ప్లాట్లను హైడ్రా తీసుకుని ప్రభుత్వానికి అప్పగిస్తుందని కొంతమంది కబ్జాదారులు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించింది. మీ ఇంటి స్థలాన్ని తక్కువ ధరకు సొంతం చేసుకోవాలనే కుట్రకోణం ఉందనే విషయాన్ని గ్రహించాలని హైడ్రా కోరింది.

### చెరువులు చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములు స్వాధీనం

ఇక చెరువుల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల గురించి పూర్తి స్థాయిలో విచారించి వాటిని స్వాధీనం చేసుకుని చెరువు అభివృద్ధిలో భాగం చేయాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. మాదాపూర్‌లోని తమ్మిడికుంటతో పాటు సున్నం చెరువును హైడ్రా కమిషనర్ శనివారం పరిశీలించారు. చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రెండు నెలల్లో చెరువుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. చెరువుల చుట్టూ ఆక్రమణదారుల పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూమి ఉంటే అంగుళం కూడా పోకుండా దానిని కాపాడాలని సూచించారు.

## నాదర్‌గుల్‌లో భూమిపై కాంగ్రెస్ పెద్దల కన్ను

తన్నుకుపోతున్నారు. హైకోర్టు తీర్పును బేఖాతరు చేస్తూ అధికార బలంతో బౌన్సర్లను పెట్టి పేద రైతులపై దాడులు చేయిస్తున్నారు. ఈ భారీ భూ కుంభకోణం, కబ్జా కంపెనీల వెనుక ఉన్నది సాక్షాత్తూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబమే'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. 'ఈ భూములను ప్రభుత్వ భూములుగా డిక్లేర్ చేయాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లేఖ రాయగా, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో వీటిని ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రభుత్వం ఈ భూములను కంటికి రెప్పలా కాపాడితే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది రోజుల్లోనే రేవంత్ రెడ్డి కన్ను ఈ భూములపై పడింది. ఈ భూముల్లో 600 మంది పేద రైతులు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈరోజు వాళ్లను భూముల్లోకి రానివ్వకుండా బౌన్సర్లను, రౌడీలను పెట్టి పోలీసుల చేత దాడులు చేయించి అక్రమ కేసులు బనాయిస్తున్నారు'అని మాజీమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### పెద్దలకు వత్తాసు పలుకుతున్న పోలీసులు

'కౌసల్య, మమత లాంటి మహిళా రైతులు 40 ఏళ్లుగా ఈ భూమినే నమ్ముకుని బతుకుతున్నారు. వారికి 5, 10 లక్షలు ఆశచూపి వెళ్లగొట్టాలని చూస్తున్నారు. బోర్లు, కంచెలు ధ్వంసం చేశారు. మహిళలను రౌడీల చేత బెదిరిస్తున్నారు. పేదలకు సాయం చేయాల్సిన పోలీసులు పెద్దలకు వత్తాసు పలుకుతున్నారు'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆరోపించారు. 'ఈ నాదర్‌గుల్ భూములు తనవని శివరాజ్ బహదూర్ అనే వ్యక్తి నిజాం కాలం నాటి మాటలు చెబుతుండగా 2005లోనే అప్పటి ఆర్డీవో ఇది ప్రభుత్వ భూమి' అని మాజీమంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. 2017లో సుప్రీంకోర్టు కూడా ఇది ప్రభుత్వానిదేనని చెప్పింది. రాష్ట్రంలో ఉన్న ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలు ఉండే అవకాశం లేదు. కానీ 2016లో శివరాజ్ బహదూర్ ఈ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ అనే కంపెనీలకు విక్రయించాడు'అని మాజీమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

### ఈ భూములను అమ్మే హక్కు ఎవరికీ లేదు

'చట్టంలోని సెక్షన్ 8, సెక్షన్ 17 ప్రకారం ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా ఈ భూములను అమ్మే హక్కు ఎవరికీ లేదు. ఈ విక్రయాలు చెల్లవని, ఇది సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారు.ఆర్డీవో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సదరు కంపెనీలు హైకోర్టుకు వెళ్లగా.. ఆర్డీవో నిర్ణయమే సరైనదని, ఈ భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్ మరియు డివిజన్ బెంచ్ (13-10-2022న) స్పష్టం చేశాయి'మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు పేర్కొన్నారు. 'అమ్మిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కూడా కోర్టు సూచించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం వద్ద ఈ కేసు 7 ఏప్రిల్ 2026 విచారణకు పెండింగ్‌లో ఉంది. సుప్రీంకోర్టులో వాళ్లకు ఎలాంటి స్టే రాలేదు, కాబట్టి హైకోర్టు తీర్పే ఫైనల్'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు పేర్కొన్నారు.

### భూములను కాపాడాల్సిన ఆర్డీవో కళ్లు మూసుకున్నారు

'సుప్రీంకోర్టులో కందుకూరు ఆర్డీవో దాఖలు చేసిన అఫిడవిట్‌లోనూ ఇది ప్రభుత్వ భూమి అనే స్పష్టం చేశారు. ఈరోజు ఉదయం భూభారతి వెబ్ సైట్‌లో చూసినా ఇది ప్రభుత్వ భూమి ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గానే చూపిస్తోంది. ఇంత స్పష్టంగా కోర్టు తీర్పులు, చట్టాలు ఉన్నప్పటికీ కస్టోడియన్ గా ఉండి భూములను కాపాడాల్సిన ఆర్డీవో కళ్లు మూసుకున్నారు'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు చెప్పుకొచ్చారు. 'మార్చి 9, 10 తేదీల్లో రైతులు కందుకూరు ఆర్డీవోకు, ఎమ్మార్వోకు, రంగారెడ్డి కలెక్టర్‌కు, చివరకు హైడ్రాకు కూడా గుండాల ఆక్రమణలపై వినతిపత్రాలు ఇచ్చారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు.ఆనాటి కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం పేదలకు వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం ఇస్తే.. ఈనాటి రేవంత్ రెడ్డి రాజ్యం గుండాలతో ఆ భూములను గుంజుకుంటోంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గుండాలు, రౌడీలు ఎందుకు రాలేదు? రేవంత్ రెడ్డి రాగానే ఎందుకు వస్తున్నారు? దీని వెనుక ఉన్న దొంగలు ఎవరో స్పష్టమవుతోంది'అని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు.

### పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా?

'పత్రికల్లో వార్తలు వచ్చినా, పేద రైతులు వెళ్లి దరఖాస్తులు ఇచ్చినా హైడ్రా కళ్లు మూసుకుందంటే పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా? శని, ఆదివారాలు వస్తే పేదల ఇళ్లు కూలగొట్టే జీవో 99 హైడ్రా, 7 వేల కోట్ల భూ కుంభకోణాన్ని ఎందుకు ఆపడం లేదు?'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ప్రశ్నించారు.'నేను చెరువులను కాపాడుతున్నానని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాదర్‌గుల్ కబ్జాలు కనిపించడం లేదా?.ఆ 373 ఎకరాల్లో 17 ఎకరాల లచ్చమ్మ కుంట (ఎఫ్టీఎల్), 6 ఎకరాల బఫర్ జోన్ ఉంది. ఆ చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్స్ అన్నీ ఈ కంపెనీలు ధ్వంసం చేశాయి. లచ్చమ్మ కుంట నిండితే అక్కడి నుంచి నాన్ చెరువు, మద్రివాని కుంట, రెడ్డి కుంట, సున్నం చెరువు, చివరకు ఇంజాపూర్ మాసం చెరువు వరకు నీళ్లు వెళ్తాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా రంగనాథ్ కు ఎందుకు వినిపించడం లేదు?'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు నిలదీశారు.

### హైడ్రా చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ పోరాటం

'సోమవారం ఉదయం కల్లా హైడ్రా రంగనాథ్ అక్కడకు వెళ్లి చర్యలు తీసుకోకపోతే.. ఎమ్మెల్యేలతో కలిసి మా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే అక్కడికి వెళ్తాం.అంతేకాకుండా అక్కడ ఉన్న 80 నుంచి 100 ఎకరాల గుట్టలను 12 ఎకరాలు లింగమయ్య గుట్ట మినహా మిగతాదంతా మింగేశారు. హైదరాబాద్ నడిబొడ్డున ఇంత మైనింగ్ జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు?'మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు నిలదీశారు.'ప్రతిపక్షాల మీద సిట్ లు వేసే రేవంత్ రెడ్డి దీనిపై ఎందుకు మాట్లాడరు?. ఈ కంపెనీల కబ్జాల వెనుక సాక్షాత్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.వాళ్లు చుట్టూ ఫెన్సింగ్ వేసి బోర్డులు పెడుతున్నారు. ముందు కోహినూర్ గ్రూప్ అని, తర్వాత శిల్పా ఇన్‌ఫ్రా, మెగా కంపెనీ అని మార్చి మార్చి బోర్డులు పెడుతున్నారుమాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.'కంపెనీస్ యాక్ట్ వెబ్ సైట్ ప్రకారం శిల్పా ఇన్‌ఫ్రా, శిల్పా రాఘవ ఎల్ఎల్పిలలో మంత్రి పొంగులేటి కొడుకు హర్షారెడ్డి, లోహిత్ రెడ్డి, స్వప్న రెడ్డి డైరెక్టర్లుగా ఉన్నారు. అలాగే మున్సిపల్ కమిషనర్ కు కాంపౌండ్ వాల్ కోసం దరఖాస్తు చేసిన ఏక్యూ స్క్వేర్ రియాల్టర్స్ కు చెందిన క్రిస్టల్ మాన్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో కూడా హర్షారెడ్డి డైరెక్టర్ గా ఉన్నారు. ఇది ముమ్మాటికీ మంత్రి పొంగులేటి కంపెనీయే అని స్పష్టమైంది'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు చెప్పుకొచ్చారు.

### ఆక్రమించిన వారిని అరెస్ట్ చేసి దొంగలు ఎవరో బయటపెట్టాలి

'రెవెన్యూ మంత్రి కుటుంబ సభ్యులే ఈ కబ్జాల వెనుక ఉన్నప్పుడు ఆర్డీవో, హైడ్రా లాంటి చిన్న అధికారులు వారిని ఎలా అడ్డుకుంటారు?. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే హైడ్రాను పంపించి ఆ అక్రమ కాంపౌండ్ వాల్ ను కూలగొట్టాలి'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఆక్రమించిన వారిని అరెస్ట్ చేసి దొంగలు ఎవరో బయటపెట్టాలి. తాత ముత్తాతల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న రైతులను తిరిగి ఆ భూముల్లోకి అనుమతించాలి'అని మాజీమంత్రి,బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు చెప్పుకొచ్చారు.

## ప్రియుడి సహాయంతో భర్తను చంపించిన భార్య.. ముగ్గురు అరెస్ట్

లక్నో: ఒక మహిళ ఆమె ప్రియుడి మధ్య ఉన్న సంబంధం గురించి భర్తకు తెలిసింది. ఈ నేపథ్యంలో అతడ్ని హత్య చేసేందుకు ప్రియుడికి ఆమె సహకరించింది. సగం కాలిన వ్యక్తి మృతదేహంపై దర్యాప్తు చేసిన పోలీసులు ఆ మహిళతో సహా ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఈ సంఘటన జరిగింది. ఏప్రిల్ 1న ఆగ్రాలోని సయ్యాన్ ప్రాంతంలో సగం కాలిన మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు.అయితే ముఖం గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో మృతదేహాన్ని గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారింది. ముంజేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా హతుడి పేరు లోకేంద్ర అని తెలుసుకున్నారు. మరునాడు అతడి అదృశ్యంపై లోకేంద్ర సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మహేంద్ర ప్రజాపతితో కలిసి చివరిసారి అతడు కనిపించినట్లు పేర్కొన్నాడు.కాగా, లోకేంద్ర హత్య కేసు ఛేదించేందుకు ఐదు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. నేర స్థలం సమీపంలో పడి ఉన్న మద్యం సీసాలు, కొన్ని కాగితపు ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఒక పండ్ల వ్యాపారి వినియోగదారుల కోసం ఆ కాగితపు ముక్కలు ఉపయోగిస్తాడని ఆ ప్రాంతంలోని షాపుల వ్యక్తులు పోలీసులకు చెప్పారు. మద్యం సీసాలపై ఉన్న క్యూఆర్ కోడ్ ఆధారంగా వాటిని ఎక్కడ కొనుగోలు చేశారో తెలుసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌ల ద్వారా నిందితులను గుర్తించారు.మరోవైపు, తగినన్ని ఆధారాలు లభించడంతో లోకేంద్ర భార్య, మహేష్ ప్రజాపతి, అతడి స్నేహితుడు ధర్మవీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## డ్రైనేజ్ పనులను పరిశీలించిన ఎల్లంపేట మాజీ వార్డు సభ్యుడు రమేష్ యాదవ్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఎల్లంపేట ప్రాంత ప్రజల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా డ్రైనేజ్ పనులను స్థానిక మాజీ వార్డు సభ్యుడు రమేష్ యాదవ్ ప్రారంభించారు. కాలనీలో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం, మురుగు నీరు రోడ్లపైకి రావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ పనులను ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం మరియు కాలనీల పరిశుభ్రత దృష్ట్యా డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ఎల్లంపేటలో ఉన్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. డ్రైనేజ్ పనులు పూర్తయితే కాలనీలో మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహనీయుల ఆశలను తూ.చా. తప్పకుండా పాటించాలి: పి.కృష్ణయ్య

**బాబు జగ్జీవన్ రావ్ సేవలు చిరస్మరణీయం**

**అతి చిన్న వయసులోనే కేంద్రమంత్రి గా పదవి బాధ్యతలు**

**భావితరాలకు ఎంతో స్పూర్తి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) భారత మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119 జయంతి ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని మహనీయుల ఆశలను నిరంతరం తూచా తప్పకుండా పాటించడమే వారికి మనమిచ్చే గొప్ప గౌరవమని హైకోర్టు న్యాయవాది పి. కృష్ణయ్య అన్నారు. రామంతపూర్ మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు భారతదేశ సామాజిక రాజకీయ చరిత్రలో అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తిగా అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అధికార ప్రతినిధి ఇల్లిటం నరసింహారెడ్డి, రామంతపూర్ డివిజన్ యువ మోర్చా అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, అంజయ్య పటేల్, పూల ప్రభాకర్, ఇతరులు పాల్గొన్నారు.

## భట్రాజు సంఘం అభివృద్ధికై పాటుపడతా: ప్రతికంఠం మోహన్ రాజు

**మెదక్ జిల్లా భట్రాజు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక**



మెదక్ (ప్రశ్న న్యూస్)భట్రాజు సంఘం అభివృద్ధికై పాటుపడతానని మెదక్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రతి కంఠం మోహన్ రాజు అన్నారు. మెదక్ జిల్లా భట్రాజు సంఘం ఎన్నికలు భట్రాజు నగర్ కాలనీలో ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులుగా ప్రతికంఠం మోహన్ రాజు,గౌరవ అధ్యక్షులు గా నందినట్టు సుధాకర్ రాజు , ప్రధాన కార్యదర్శి గా బట్టు వెంకట నరసింహ రాజు,కోశాధికారిగా ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, ఉపాధ్యక్షులు గా బట్టు రాజ్ కుమార్, బట్టు రామరాజుకార్యదర్శులు గా బట్టు పృథ్వీరాజు, కేశవరాజు మోహన్ రాజు, ప్రచార కార్యదర్శి గా ప్రతి కఠం వికాస్ రాజు,కార్యవర్గ సభ్యులు గా బట్టు రాజు సంతోష్ రాజు, ప్రతి కంఠం శ్రీధర్ రాజు, లక్ష్మణ్ రాజు,విద్యాకరాజు, గౌరవ సలహాదారులు గా బట్టు వెంకటరాజు, బట్టు చంద్రశేఖర్ రాజు, సుదర్శన్ రాజు, ప్రతి కంఠం నాగరాజును ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా సింగభట్టు రామరాజు, పర్యవేక్షకులు ఎర్రమరాజు సాయి కృష్ణ, సహాయ ఎన్నికల అధికారి ఎర్రమరాజు భాను చందర్ రాజు సమక్షంలో సజావుగా నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించారు.నూతన కార్యవర్గానికి పదవీ బాధ్యతలను అప్పగించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని..దూషించిన ప్రతాప్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**- సీఎం రేవంత్ రెడ్డి నుండి లబ్ధి పొందిన "వంటేరు" గతాన్ని మరవడం సిగ్గుచేటు**

**- రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగిస్తూ వైరల్ చేసిన ప్రతాప్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) కెసిఆర్ క్యాంపు కార్యాలయంలో తాము ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగిస్తూ ప్రతాప్ రెడ్డి వైరల్ చేయడాన్ని నిరసిస్తూ గజ్వేల్, కొండపాక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ఆదివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పట్ల అగౌరవంగా మాట్లాడడంతో పాటు ఆయన చిత్రపటాన్ని అగౌరవ పరుస్తూ విసిరే ప్రయత్నం చేయగా, ఆయన ఏ హోదాలో తొలగించారని నిలదీశారు. టిడిపి హయాంలో సీఎం రేవంత్ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రస్తుతం ఆయనను దూషించడం తిన్నింటి వాసాలు లెక్కించడమే అవుతుందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ లో చేరిన ప్రతాప్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయాలని రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కిన విషయాన్ని మరిచినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే ఎలక్షన్ల సందర్భంగా కేసీఆర్, హరీష్ రావులను తిట్టిన తిట్టు తిట్టకుండా దూషించిన వంటేరు ప్రతాప్ రెడ్డి వారి చంకనే చేరి కాంగ్రెస్ పై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందని అన్నారు. అంతేకాకుండా గతాన్ని మరిచిన ప్రతాప్ రెడ్డి మూడుసార్లు ఓటమి చెంది రూ కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి, డిసిసి అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి లక్ష్యంగా విమర్శలు చేస్తున్న ఆయన అవినీతి, అక్రమాలను త్వరలోనే బహిర్గతం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభియాన్ చైర్మన్ నర్సింహ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, మాజీ కోఆప్షన్ షరీఫ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, కౌన్సిలర్లు, నేతలు గుంటుకు లక్ష్మి శ్రీనివాస్, సంతోష రాములు గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సారిక శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, డాక్టర్ వహీద్, సమీర్, అస్గర్, కరుణాకర్ రెడ్డి, మహేష్, కోడకండ్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాల్లో సీఎం ఫోటో ఉండాల్సిందే

**-అదే లక్ష్యంతో క్యాంప్ ఆఫీసులో రేవంత్ రెడ్డి ఫోటో బిగించాం**

**-క్యాంపు కార్యాలయం కేసీఆర్ సొంత ఆస్తి కాదు**

**- సిద్ధిపేట డిసిసి అధ్యక్షులు తూశీకుంట అక్షారెడ్డి**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో ఉండాలనేది ప్రభుత్వ జీవోలు చెప్తుండగా, అదే లక్ష్యంతో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో రేవంత్ రెడ్డి ఫోటో బిగించినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయం కేసిఆర్ సొంత ఆస్తి కాదని, ప్రభుత్వ నిధులతోనే ఆ భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ క్యాంపు కార్యాలయాన్ని బిఆర్ఎస్ భవన్ గా, సొంత ఆస్తి లాగా, వ్యక్తిగత పనులకు వాడుకుంటున్నట్లు ఆరోపించారు. శాంతియుతంగా, గొడవలకు అవకాశం లేకుండా, గాంధేయ మార్గంలో రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే కెసిఆర్ చిత్రపటానికి ఎలాంటి నష్టం చేయకుండా, ఆయన ఫోటోకు ఎదురుగా సీఎం ఫోటో బిగించినట్లు పేర్కొన్నారు. కాగా ప్రజా పాలనలో భాగంగా 5వ వార్డులో కేసీఆర్ ఫోటో లేదని సీఎం ఫ్లెక్సీని అధికారుల సమక్షంలోనే మున్సిపల్ చైర్మన్ తొలగించగా, దానిని దృష్టిలో పెట్టుకొని తాము రేవంత్ రెడ్డి పెట్టినట్లు చెప్పారు. అయితే బిఆర్ఎస్ నేతలు ప్రోటోకాల్ అంశాన్ని తెరపైకి తెచ్చినందున తాము స్పందించాల్సి వచ్చిందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండని, సమస్యలు పరిష్కరించని, ప్రభుత్వ సొమ్ము వేతనంగా పొందుతున్న ఎమ్మెల్యే కేసీఆర్ ను తొలగించాలని కోరుతూ సిద్దిపేట నుండి గవర్నర్ కార్యాలయం వరకు పాదయాత్ర చేసి వినతి పత్రం అందజేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. క్యాంపు వద్ద తాము ఎలాంటి దాడులు, దౌర్జన్యం, ధ్వంసం చేయలేదని, అది తమ అభిమతం కూడా కాదని తెలిపారు. కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తుండగా, వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. క్యాంపు ఆఫీసు నిర్మించి ఏడేండ్లు దాటుతున్నప్పటికీ కెసిఆర్ అడుగు పెట్టిన దాఖలాలు లేవని, ఆయన ఇప్పటికైనా తన ఆఫీసుకు వచ్చి సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో వెళ్లినట్లు తెలిపారు. గతంలో సైతం ఎర్రవల్లి ఫామ్ హౌజ్ వద్దకు వెళ్లి వినతి పత్రం అందించే ప్రయత్నం చేయగా, కెసిఆర్ అందుబాటులోకి రాలేదని పేర్కొన్నారు. ఆయన గజ్వేల్ అభివృద్ధి కోసం క్యాంపు కార్యాలయానికి వస్తే సహకరించడానికి సిద్ధంగా ఉండగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మాజీ ముఖ్యమంత్రిగా కెసిఆర్ కు తప్పకుండా గౌరవిస్తామని ఆంక్షా రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, కనకయ్య గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు మొనగారి రాజు, కౌన్సిలర్లు, నేతలు నర్సింహారెడ్డి లక్ష్మీ శ్రీనివాస్, సంతోష రాములు గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి సమీర్ అస్గర్ కొడకొండ్ల బాలు అజీమ్ పాల్గొన్నారు.

**స్కూటీని ఢీకొట్టి.. 5 కిలోమీటర్లు లాక్కెళ్లిన డీసీఎం..**

## మాదాపూర్ యాక్సిడెంట్

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఓ డీసీఎం వాహనం బీభత్సం సృష్టించింది. ఓ స్కూటీని ఢీకొట్టి 5కిలోమీటర్ల మేర ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఒక మహిళ మృతిచెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. కేరళకు చెందిన హనియ్యా ఆయేషా (22), అబ్దుల్ బాసిత్ దంపతులు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చారు. ఇక్కడే మహేశ్వరం సమీపంలో ఉంటూ మలబార్ జువెల్లరీ షాపులో పనిచేసుకుంటున్నారు. శనివారం సాయంత్రం ఎప్పటిలాగే విధులు పూర్తి చేసుకున్న దంపతులు.. చిన్న షాపింగ్ చేసుకుని ఇంటికి బయల్దేరారు. ఈ క్రమంలో మాదాపూర్ మైండ్ స్పేస్ సమీపంలో వారి స్కూటీని ఓ డీసీఎం ఢీకొట్టింది.స్కూటీ టైర్ల కింద ఈడ్చుకుంటూ వస్తున్నా డీసీఎం వ్యాన్ను ఆపలేదు. అలా ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత స్థానికులు గమనించి డీసీఎంను అడ్డుకున్నారు. దీంతో డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. క్లీనర్‌ను స్థానికులు పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు.కాగా, ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన దంపతులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయేషా మృతిచెందినట్లుగా వైద్యులు తెలిపారు. అబ్దుల్ బాసిత్ పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆయేషా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

## కాంగ్రెస్ అరాచక పాలన అంతు చూస్తాం

**- జడ్పీ మాజీ చైర్‌పర్సన్**



జగిత్యాల : రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాలు అధికార మదంతో చేసిన దాడిని జగిత్యాల జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు.తెలంగాణ పర్యాటకం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అరాచక పాలన అంతు చూస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా రౌడీల రాజ్యంగా మార్చేశారని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్‌ను ఎవరూ చెదిపేయలేరని అన్నారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. చిల్లర దాడులకు బీఆర్ఎస్ భయపడదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ 60 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ అని, కేసీఆర్ సైనికులుగా ప్రజల పక్షాన సమస్యల పట్ల పోరాడుతామని వెల్లడించారు. ఈ సమావేశంలో జగిత్యాల రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు అయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, పాక్స్ మాజీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కమలాకర్ రావు, ఎల్లా రాజన్న, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ నుంచి 50 లక్షలు కాజేసిన నకిలీ ఏసీబీ అధికారి.. ఐదేళ్ల తర్వాత అరెస్టు



ఏసీబీ అధికారిగా నటించి తహశీల్దార్‌ను బురిడీ కొట్టించి రూ.50 లక్షలు కాజేసిన ఓ కేటుగాడిని పోలీసులు అరెస్టు చేశారు. గత ఐదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న మోసగాడినికి చివరకు సత్యసాయి జిల్లాలో అరెస్టు చేశారు.అసలేమైందంటే.. 2021లో అనంతపురం జిల్లా ముదిగబ్బులో తహశీల్దార్‌గా పనిచేస్తున్న అన్వర్ హుస్సేన్‌కు ఓ వ్యక్తి కాల్ చేశాడు. తాను ఏసీబీ అధికారిని అని నమ్మించాడు. అవినీతి కేసులు పెట్టిస్తానని భయపెట్టి రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరించాడు. భయపడిపోయిన తహశీల్దార్ వెంటనే నకిలీ ఏసీబీ అధికారికి రూ.50 లక్షలు ఇచ్చాడు. డబ్బు చేతిలో పడగానే కాల్ చేసిన వ్యక్తి కనిపించకుండాపోయాడు. అప్పట్లోనే మోసపోయానని గ్రహించిన అన్వర్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అనంతపురం జిల్లా కూడేరు మండలం కలగల్లు గ్రామానికి చెందిన ఎరుకల హనుమంతుగా గుర్తించారు. అయితే గత ఐదేళ్లుగా హనుమంతు ఆచూకీ దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో పోలీసులు సాంకేతిక ఆధారాలు, గోప్య సమాచారంతో నిందితుడి కదలికలను కొంతకాలంగా గమనిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో నిన్న అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారిస్తే మరిన్ని వివరాలు బయటకొచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

## ఇవాళ ఒక్కరోజే యూఏఈ నుంచి భారత్‌కు 90 ప్రత్యేక విమానాలు..!



గల్ఫ్ ప్రాంతం నుంచి భారత్ కు విమాన సర్వీసుల రాకపోకలు మెరుగుపడుతున్నాయి. ఆదివారం ఒక్కరోజే యూఏఈ నుంచి 90 ప్రత్యేక విమానాలు భారత్‌కు చేరుకున్నాయి. ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన వెలువడింది. సౌదీ అరేబియా , ఒమన్ నుంచి కూడా విమానాలు నడుస్తున్నాయి. ఖతార్ గగనతలం పాక్షికంగా తెరుచుకోవడంతో అక్కడి నుంచి 8 నుంచి 10 విమానాలు వచ్చే అవకాశం ఉంది. కువైట్, బహ్రెయిన్ దేశాల్లో గగనతలాలను మూసివేసినప్పటికీ, సౌదీ అరేబియాలోని దమ్మామ్ మీదుగా ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తున్నారు.అదేవిధంగా, ఇజ్రాయెల్ నుంచి ఈజిప్ట్, జోర్డాన్ మీదుగా, ఇరాక్ నుంచి జోర్డాన్, సౌదీ అరేబియా మీదుగా భారతీయులను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇరాన్ నుంచి ప్రయాణాలను అర్మేనియా, అజర్‌బైజాన్ ద్వారా సులభతరం చేస్తున్నారు. ఇటీవల ఒమన్ తీరంలో నౌకపై జరిగిన దాడిలో మరణించిన భారత నావికుడి పార్థివదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చారు. ఆయన కుటుంబానికి అవసరమైన అన్ని సహాయాలను అందిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మరోవైపు ఇరాన్‌లో చిక్కుకుపోయిన 345 మంది భారత జాలర్లు శనివారం సురక్షితంగా చెన్నైకి చేరుకున్నారు. గల్ఫ్, పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులను విదేశాంగ మంత్రిత్వ శాఖ నిశితంగా గమనిస్తోంది. భారతీయుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టంచేసింది. ఇందుకోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను, 24 గంటల హెల్ప్‌లైన్లను నిర్వహిస్తున్నారు. అక్కడి భారత రాయబార కార్యాలయాలు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులు, నౌక సిబ్బందికి కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు విదేశాంగ శాఖ పేర్కొన్నది.

## వడదెబ్బకు ఉపాధి కూలి మృతి..

**మరో ఎనిమిది మందికి అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు**




ఆసిఫాబాద్ : జిల్లాలోని లింగాపూర్ మండలం ఎల్లపటార్ గ్రామంలో వడదెబ్బ కారణంగా ఒకరు మృతి చెందారు. మరో ఎనిమిది మంది ఆసుపత్రి పాలయ్యారు. గత వారం రోజులుగా వేసవి తీవ్రత పెరగడంతో ఆత్రం అక్బర్ షా అనే ఉపాధి కూలీ మృతి చెందగా మరో ఎనిమిది మంది దినకర్షవ్ ( 21), మారు ( 20 ), తూర్పు బాయి ( 20 ) , ఆత్రం రాము ( 5 ) , ఆత్రం సుజాత ( 18 ), ఆత్రం యశోద ( 10 ) , హీరా ( 18 ), సీతారాం ( 45 ) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని హుటాహుటినా జైనూర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

## దళితుల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రాం చేసిన సేవలు అమూల్యం

**- దళిత సంఘాల అధ్యక్షులు, జాగిర్యాల సర్పంచ్ : గడల ప్రసాద్**

**-భీంగల్ మండల కేంద్రంలో ఘనంగా జగ్జీవన్ రాం జయంతి వేడుకలు**



భీంగల్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా,భీంగల్ పట్టణ,భీంగల్ మండల కేంద్రంలో దళిత సంఘాల అధ్యక్షులు,జాగిర్యాల గ్రామ సర్పంచ్ గడాల ప్రసాద్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోదిరే నాగమణి స్వామి, వైస్ చైర్మన్ సంటి లత, జె.జె. నర్సయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, దళిత సంఘ నాయకులు చెప్పాల గణేష్, కాంతయ్య, నవీన్, దేవిదాస్, రాజేశ్వర్, అనిల్ చౌదరి, రాజేందర్, రతన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడల ప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధిలో, ముఖ్యంగా దళితుల సంక్షేమంలో చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత సోదరులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా షాహిన్ పాషా

**షాహిన్ పాషాను సన్మానించిన కౌన్సిలర్**

**వేణు గోపాల్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన షాహిన్ పాషాను స్థానిక కౌన్సిలర్ వేణు గోపాల్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సద్ది సుదర్శన్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వేణు గౌడ్ మాట్లాడుతూ, పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా షాహిన్ పాషా గుర్తింపు పొందారని అన్నారు. జిల్లా కార్యదర్శిగా ఆయనకు లభించిన ఈ బాధ్యత పార్టీ మరింత బలోపేతానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. షాహిన్ పాషా మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి తోటకూర వజ్రేష్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసుల హ్యాట్రిక్ విజయం

**మూడోసారి మొత్తం ఛాంపియన్‌షిప్ కైవసం**

**మేడ్చల్‌కు గర్వకారణంగా గిర్మాపూర్‌కు చెందిన దేవేందర్ ప్రసాద్‌కు స్వర్ణ పతకం**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ పోలీస్ విభాగం మరోసారి దేశవ్యాప్తంగా తన ప్రతిభను చాటుతూ జాతీయ స్థాయిలో ఘన విజయాన్ని నమోదు చేసింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన 69వ అఖిల భారత పోలీస్ విధి సమ్మేళనం ఏఐపిడిఎం 2025-26లో తెలంగాణ పోలీస్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. దీంతో తెలంగాణ పోలీసులు వరుసగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో తెలంగాణ పోలీస్ సిబ్బంది శాస్త్రీయ నేర పరిశోధన, ఆధునిక సాంకేతిక నైపుణ్యం, ఫీల్డ్ డ్యూటీ నైపుణ్యం, ఫోటోగ్రఫీ, వీడియో చిత్రీకరణ, కంప్యూటర్ అవగాహన, యాంటీ సబోటాజ్ తనిఖీ వంటి పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాల వర్షం కురిపించారు. ఈ విజయంతో తెలంగాణ పోలీసులు కేవలం క్రమశిక్షణలోనే కాదు, ఆధునిక దర్యాప్తు సామర్థ్యంలోనూ దేశానికి ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు.పతకాల పరంపర.. తెలంగాణ పోలీసులకు జాతీయ కీర్తిఈ పోటీల్లో తెలంగాణ జట్టు మొత్తం 6 స్వర్ణ పతకాలు,3 వెండి పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించి, అదనంగా 3 విజేత ట్రోఫీలు, 2 రన్నరప్ ట్రోఫీలు గెలుచుకుని మొత్తం విజేత ట్రోఫీని సొంతం చేసుకుంది.జాతీయ స్థాయిలో వరుసగా మూడోసారి ఛాంపియన్‌షిప్ గెలుచుకోవడం తెలంగాణ పోలీసుల శిక్షణ, ప్రతిభ, అంకితభావానికి నిదర్శనం. ఈ విజయంలో మేడ్చల్‌కు చెందిన ముక్కెర దేవేందర్ ప్రసాద్ స్వర్ణ పతకం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. తెలంగాణకు కీర్తి, మేడ్చల్‌కు గౌరవం తీసుకొచ్చిన ఈ విజయాన్ని ప్రజలు హర్షిస్తున్నారు.

# ఉప్పల్ బాగాయత్‌లో కమర్షియల్ నిర్మాణాలు

**- ఉప్పల్ ఉప కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా**
**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**
**- ఉప్పల్ భాగవత్ లో నిర్మాణాలకు అనుమతులు ఉండవా?**
**- చేంజ్ మాన్ లకు, నాక్ ఇంజనీర్లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా**
**- టౌన్ ప్లానింగ్ ఏసిపి సెక్షన్ ఆఫీసర్ క్షేత్రస్థాయిలో నిర్మాణాలపై చర్యలు తీసుకోరా?**







ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ బాగా ఎత్తు 96,113, ప్లాట్ నెంబర్లలో భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ ఏసిపి టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ పర్యటించకుండా చైన్ మ్యాన్లు, నాక్ ఇంజనీర్ లు ఏది చెప్పినా సరే అని పని కానిస్తున్నారని క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించకుండా అక్రమ నిర్మాణాలకు, కమర్షియల్ నిర్మాణాలకు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వాటిపై చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారని ఉప్పల్ ఉప కమిషనర్ రాజుకు ఫిర్యాదు చేసిన మౌనంగా ఉంటున్నారని కారణం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి భారీగా గండి కొడుతూ అధికారులు తమకు తోచిన విధంగా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేసిన దినపత్రికల్లో కథనాలు వచ్చిన డోంట్ కేర్ అన్నట్టు వాళ్లకి కావలసింది వాళ్లకు అందితే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన అటు వంక కూడా చూడటం లేదని, వీరికి రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అక్రమ నిర్మాణ లకు వత్తాసు పలుకుతున్నారని మాజీ కార్పొరేటర్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు మేమున్నామని భరోసా ఇస్తూ అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకులు టౌన్ ప్లానింగ్ అధికారులు కలసి నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పురపాలక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న స్థానిక రాజకీయ నాయకుల అండదండలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఉండడంతో అక్రమ నిర్మానులకు ఉప్పల్ సర్కిల్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని వీటిపై అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టి అధికారులపై చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వాటికి విద్యుత్ మీటర్లు ఇవ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రేటర్ మల్కాజిగిరిలో భారీ అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారుల కన్ను సైకల్లో నిర్వహిస్తున్నారని పురపాలక శాఖామంత్రి పదేపదే టౌన్ ప్లానింగ్ అధికారులకు హెచ్చరించిన అధికారులు తమకు కావాల్సింది అందడంతో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పడుతున్నారని జరగరాని సంఘటన జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మల్కాజి గిరి కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే రాజకీయ నాయకులపై టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**రాష్ట్ర బీజేపీ నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి, సామాజిక న్యాయానికి ప్రతీక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు మేడ్చల్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహనికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ జయంతి వేడుకల్లో రాష్ట్ర బీజేపీ నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ దేశానికి, ముఖ్యంగా అణగారిన వర్గాలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. సామాజిక సమానత్వం, దళితుల సాధికారత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ గౌడ్, బాబు జగ్జీవన్ రామ్ కేవలం రాజకీయ నాయకుడే కాకుండా సామాజిక మార్పుకు మార్గదర్శకుడని పేర్కొన్నారు. పీడిత, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని, ఆయన ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అలాగే సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయన సేవలు, త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఈ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్, మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ఐఎన్టియుసి అధ్యక్షుడు ఎర్ర విజయరావు, రావల్కోల్ మహేష్, నర్సింగ్ రావు, రాజకీయ, సామాజిక నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్**



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు గుండ్లపోచంపల్లి 299 డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మినీ ట్యాంక్‌బండ్‌పై ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు. ఆయన దేశ రాజకీయాల్లో, సామాజిక రంగంలో, ముఖ్యంగా అణగారిన వర్గాల సాధికారత కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. అలాగే కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన అనేక ప్రజాహిత చట్టాలకు పునాది వేశారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, దళితుల సాధికారత కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప మేధావి, ప్రజానాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దళిత, పీడిత వర్గాల కోసం అహర్నిశలు పోరాడిన నాయకుడిగా బాబు జగ్జీవన్ రామ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని భానుచందర్ అన్నారు. దాదాపు నలభై ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే 1935లో అంటరాని వర్గాల సమాన హక్కుల కోసం స్థాపించబడిన "ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్" సంస్థ ఏర్పాటులో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని వివరించారు. ఈ జయంతి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నర్సింగ్ రావు, మహేష్, నటరాజ్, మల్లికార్జున్, ప్రవీణ్, బాలరాజు, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్, గుండ్లపోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, జనార్దన్ రెడ్డి, మలిగే అశోక్, వెంకట్, ఉదయ్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డివిజన్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

**అణగారిన వర్గాల అభ్యున్నతి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం నాయకులు**



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ ) భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు మేడ్చల్ డివిజన్, కిష్టాపూర్ పూడూరు డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మేడ్చల్ మరియు కిష్టాపూర్ డివిజన్‌లలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి, సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కుల, వర్గ, మత భేదాలు లేకుండా సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలనే ఆయన సంకల్పాన్ని అందరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, విద్య, రాజకీయ చైతన్యం, సేవా భావం వంటి విలువలను యువత అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఏ నవీన్ రెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజల పట్ల చూపిన అంకితభావాన్ని వివరించారు. అలాగే మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శంకర్, మాజీ ఉపసర్పంచ్ నర్సింహా రెడ్డి, రామన్నగారి రాఘవేందర్ గౌడ్, చీర్ల రమేష్, రామన్నగారి సంతోష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు (చాపరాజు), కౌడే మహేష్, ఐఎన్టీయూసీ అధ్యక్షుడు చంద్రయ్య గౌడ్, దుర్గం వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగు రాకేష్, చీర్ల ఆకాష్, వేముల రంజిత్ రెడ్డి, జీడిపల్లి శివ, జీడిపల్లి రామకృష్ణ, తొంట యాదయ్య, తొంట సుధాకర్, పత్తి శంకర్, పత్తి ఆంజనేయులు, మిరియాల గణేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబిల్‌పూర్ గ్రామంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) భారత మాజీ ఉప ప్రధానమంత్రి, సామాజిక న్యాయానికి కట్టుబడి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా డబిల్‌పూర్ గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని నాయకులు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డబిల్ పూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోషిక అశోక్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ్ చందర్, అర్జున్, పొట్టి మధు, హనుమంత్, సాయికిరణ్, నిరంజన్ దాస్, అఖిల్, పద్మారావు, లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల త్యాగ ఫలితమే చట్టసభల్లో రాజధాని బిల్లు ఆమోదం

**- నందమూరి రామకృష్ణబాబు**



విజయవాడ (ప్రశ్న న్యూస్) రాజధాని రైతులు మాట్లాడుతూ, గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మా రాజధాని రైతులను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తే మాకు అండగా ఉంటూ నేనున్నాను అంటూ భరోసానిచ్చిన నందమూరి రామకృష్ణ బాబు గారికి మా రాజధాని రైతులు తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలవడానికి వచ్చామని అన్నారు.

**నందమూరి రామకృష్ణబాబు మాట్లాడుతూ**

ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ పార్టీని 11 సీట్లకు దిగజార్చినా కూడా ఆయనకు బుద్ధి రావడం లేదని, రాజధాని అమరావతి గా ఉండాలని ఆనాడు రైతులు ఉద్యమాలు చేస్తుంటే ఆడవాళ్లు అని కూడా చూడకుండా అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని వివస్త్రలని చేసి అన్యాయంగా, అక్రమంగా హింసించారని, న్యాయం ధర్మము ఎప్పటికైనా విజయం సాధిస్తుందని పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందడంతో రుజువైందని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన రాజధాని రైతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిచిన్న, చెన్నుపాటి గాంధీ, వల్లూరు కిరణ్, బెస్త రాంప్రసాద్, దివాకర్, సొంటి శివరాం ప్రసాద్, నరసయ్య, మహమ్మద్ నూరు, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్పల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.వినయ్



దర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల దర్పల్లి ఎస్ఐ శ్రీనివాస్ సెలవుపై వెళ్లగా నిజామాబాద్ నుంచి బదిలీపై వచ్చిన ఎస్ఐ కే. వినయ్ నియమించబడ్డారు. ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు మా బాధ్యత ఎవరైనా ఆటంక కలిగిస్తే చర్యలు తప్పవు యువత సన్మార్గం లో నడవాలి, మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా మంచిగా పై చదువులు చదువుకోవాలని మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని మాకు దొరికితే కేసులు తప్పవని అన్నారు.

# వేములవాడ దేవస్థానానికి ఇంచార్జి ఈఓగా అంజనా రెడ్డి బాధ్యతలు స్వీకరణ



వేములవాడ(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఇంచార్జి ఈఓగా అంజనా రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆలయ ఈఓ రమాదేవి 13 రోజుల సెలవుపై వెళ్లిన నేపథ్యంలో, ఎండోమెంట్స్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈఓగా ఉన్న అంజనా రెడ్డిని తాత్కాలికంగా ఇంచార్జి ఈఓ గా నియమించారు. బాధ్యతలు స్వీకరించేందుకు ఆలయానికి చేరుకున్న అంజనా రెడ్డి, ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. తరువాత ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రావణ్ కుమార్ శేషవస్త్రం, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఈఓ చాంబర్లో అంజనా రెడ్డి అధికారికంగా ఇంచార్జి ఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో నేతల నివాళులు - జగ్జీవన్ రాం సేవల స్మరణ

**- కేంద్రమంత్రి బండి సంజయ్,**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాళులు**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కరీంనగర్లో నేతలు ఘన నివాళులు అర్పించారు. భారత రాజకీయాల్లో సామాజిక న్యాయానికి అంకితభావంతో పనిచేసిన మహానేత బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్లోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఉన్న బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. కేంద్రంలో సుమారు 29 సంవత్సరాల పాటు మంత్రిగా పనిచేసి, ప్రజాసేవే పరమ ధర్మంగా ఆచరించిన నేతగా జగ్జీవన్ రామ్ నిలిచారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. అలాగే ఆయన చూపిన సంస్కరణ మార్గాలు, విలువలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో పాటు పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చిన ముద్దం రవీందర్ గౌడ్

**- మొక్క నాటి సమాజానికి స్ఫూర్తి గా నిలిచిన "ముద్దం రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు"**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామానికి చెందిన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దం రవీందర్ గౌడ్ తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేకంగా హరిత కార్యక్రమంతో జరుపుకున్నారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రేరణతో హరిత సేనలో భాగంగా కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి తన నివాసం ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ముద్దం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి కర్తవ్యంగా భావించాలి. పుట్టినరోజులు, శుభ సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని పెంచడం ద్వారా సమాజానికి మంచి సందేశం ఇవ్వవచ్చు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వంటి కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచుతున్నాయి" అని తెలిపారు. ముద్దం రవీందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



జోగినిపల్లి రవీందర్ రావు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పార్టీ మండలాధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య ఫోన్ ద్వారా హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం సాగర్, అక్కెనపల్లి కరుణాకర్, శ్రేయాస్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష నిర్మూలనకు జగ్జీవన్ రాం చేసిన సేవలు చిర స్మరణీయం

**- సామాజిక సమానత్వానికి కృషి చేసిన మహా నేత జగ్జీవన్ రాం**

**- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ జిల్లా సభ్యులు,**
**బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్**

**- బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి నివాళులర్పించిన సుధాకర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా సభ్యులు,బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు, దళితుల సామాజిక న్యాయం సాధనకు జగ్జీవన్ రామ్ జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణలో సామాజిక న్యాయం, అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

# శ్రీ భీమేశ్వరస్వామివారి సేవలో టి.జీ.ఎన్.పీ.డీ.సీ.ఎల్.సీఎండి : కర్ణాటి వరుణ్ రెడ్డి

**- వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు**

**- "పొలంబాట" తో రైతుల విద్యుత్ సమస్యలకు పరిష్కారం**

**- టిజీఎన్పిడిసీఎల్ సీఎండి : కర్ణాటి వరుణ్ రెడ్డి**



వేములవాడ (ప్రశ్న న్యూస్) టీజీఎన్పీడీసియల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదివారం వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి, వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఏఈఓ జి. శ్రవణ్ కుమార్ సీఎండీకి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అనంతరం చెక్కపల్లి రోడ్డులోని సబ్‌స్టేషన్‌తో పాటు 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లను పరిశీలించిన సీఎండీ, విద్యుత్ సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ఐదు రోజుల్లో 250 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న 2500 కనెక్షన్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల మగ్గాల కార్మికులకు ఉపశమనం కలిగించేలా వారి విద్యుత్ బిల్లులను కేటగిరి-3 నుంచి 4ఏకు మార్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన "పొలంబాట" కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. వేసవి కాలంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫాల్ట్ పాసింగ్ ఇండికేటర్ల ఏర్పాటు, బంచ్డ్ ఫీడర్లలో బ్రేకర్ల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించి, సేవల పనితీరును సమీక్షించారు. మీసేవ, సాప్ ద్వారా పారదర్శక సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటరమణ, ఏడీఈ గంగాధర్, అనిల్, విజిలెన్స్ ఎస్ఐ ఓంకార్ యాదవ్, తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రాం చేసిన కృషి చిర స్మరణీయం

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు : ల్యాగల దేవయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బోయినిపల్లి మండలం అధ్యక్షులు ల్యాగల దేవయ్య ఘనంగా బాబూ జగ్జీవన్ రాం చిత్రటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ల్యాగల దేవయ్య మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆయన పని చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత సమాజంలో కూడా ఆయన ఆలోచనలు అత్యంత ప్రాసంగికమని, ముఖ్యంగా యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సామాజిక మార్పు కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

# పోలీసుల కృషికి ఫలితం

## - పాత కేసులో నిందితుడు అదుపులో

**- 14 ఏళ్లుగా పరారీలో ఉన్న హత్య కేసు నిందితుడు రిమాండ్ కు తరలింపు**

**- నిందితుడి పట్టివేతకు కృషి చేసిన సిబ్బందికి అభినందనలు**

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో 2011లో సంచలనం సృష్టించిన హత్య కేసులో ప్రధాన నిందితుడు కొండపల్లి బుచ్చయ్యను వేములవాడ పట్టణ పోలీసులు తాజాగా అదుపులోకి తీసుకున్నారు. ఆ కేసులో భాగంగా, తన భార్య కొండపల్లి జమునను బుచ్చయ్య దారుణంగా హత్య చేసినట్టు అప్పట్లో కేసు నమోదు అయింది. విచారణ అనంతరం కోర్టు శిక్ష విధించినప్పటికీ, బుచ్చయ్య చాలా కాలంగా పరారీలోనే ఉండి పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటూ వచ్చాడు. ఇటీవల అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ కావడంతో పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఎస్సై రామ్మోహన్ నేతృత్వంలోని పోలీసు బృందం ప్రజ్ఞాపూర్ సమీపంలో బుచ్చయ్యను పట్టుకుంది. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. నిందితుడి అరెస్టులో కీలక పాత్ర పోషించిన ఎస్సై, సిబ్బందిని వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ అభినందించారు.

# సామజిక న్యాయానికి ప్రతీక బాబూ జగ్జీవన్ రాం

**- బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**-నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశానికి విశిష్ట సేవలు అందించిన మహానేత బాబూ జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలను ఆదివారం గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని తెలిపారు. సామాజిక న్యాయం కోసం, పేదల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, వార్డు సభ్యులు ఉమ్మారెడ్డి అనిల్, ఆవుల మల్లయ్య, గ్రామ ప్రజలు చెంచు సంపత్, ముస్కు నాగరాజు, ఎర్ర శ్రీనివాస్, నరేష్, మల్లయ్య, భూమయ్య, తిరుపతి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరపాలి

**- బీఆర్ఎస్ యూత్ సెల్ నియోజకవర్గం**
**ఉపాధ్యక్షులు :భక్తు విజయ్ కుమార్**



చొప్పదండి (ప్రశ్న న్యూస్)ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని యువజన విభాగం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు అధిక ఫీజులతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించినట్లే, ఫీజుల నియంత్రణ కోసం కూడా అసెంబ్లీ సమావేశాలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధమై నెలలు గడిచినా అమలు చేయకపోవడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల పెంపుపై ప్రభుత్వం మౌనం వహించడం అనుమానాస్పదమని, వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# 'రణబాలి'లో జయమ్మగా రష్మిక..

## బర్త్‌డే వేళ అదిరిపోయే అప్‌డేట్!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ట్రీట్ ఇచ్చారు. ఆమె నటిస్తున్న పలు క్రేజీ ప్రాజెక్టుల నుంచి వరుస అప్‌డేట్లు వస్తుండగా, విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న 'రణబాలి' చిత్రం నుంచి వచ్చిన పోస్టర్, స్పెషల్ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పోషిస్తున్న 'జయమ్మ' పాత్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చిత్ర బృందం ఒక ప్రత్యేకమైన పోస్టర్, మేకింగ్ వీడియోను విడుదల చేసింది.

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో 'రణబాలి' అనే భారీ పిరియాడిక్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత విజయ్, రష్మిక కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను అలరించడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' వంటి విభిన్నమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యన్, ఈసారి ఒక పవర్‌ఫుల్ పీరియాడిక్ కథతో రాబోతున్నారు. పుట్టినరోజున 'జయమ్మ'గా

# వాళ్లు నేరస్థులుకారు!

మద్యానికి బానిస కావడం వ్యక్తిగత పతనం ఏ మాత్రం కాదని, దాన్నొక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా చూడాలని బాలీవుడ్ భామ జాన్వీకపూర్ అన్నారు. ఇటీవల ఓ సెమినార్‌లో పాల్గొన్న జాన్వీ.. ఈ విషయం గురించి మాట్లాడుతూ 'మద్యానికి బానిసైన వాళ్ల క్యారక్టర్‌ని తక్కువ చేసి మాట్లాడటం సరైన పద్ధతి కాదు. నిజానికి ఏ వ్యసనమైనా విలాసం కాదు. అదొక మానసిక రుగ్మత. ఒత్తిడి, ఆందోళన, ఇతర వ్యక్తిగత కారణాల వల్ల చాలామంది అనుకోకుండా వ్యసనాలకు లోనవుతుంటారు. సమాజం వారిని నేరస్థుల్లా కాకుండా.. చికిత్స అవసరమైన రోగుల్లా గుర్తించాలి. విమర్శించడం, దూరం పెట్టడం చేయకుండా, ప్రేమను పంచాలి. సమాజం నుంచి సానుభూతి, మద్దతు లభించినప్పుడే అలాంటివారు త్వరగా కోలుకోగలరు' అని చెప్పుకొచ్చింది జాన్వీకపూర్. సున్నితమైనఇలాంటి సామాజిక అంశంపై స్పష్టమైన అవగాహనతో జాన్వీ కపూర్ మాట్లాడంపై నెటిజన్లు ప్రశంసలు





# హద్దులు దాటేంత పిచ్చి ప్రేమలో పడాలనుంది

## - మృణాల్ ఠాకూర్

'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్, తన ప్రేమ అభిప్రాయాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హద్దులు దాటేంత పిచ్చి ప్రేమలో పడాలనుందని, తన కోసం అన్ని సరిహద్దులు చెరిపేసే వ్యక్తి ఇంకా తన జీవితంలోకి రాలేదని ఆమె అన్నారు. అడివి శేష్‌తో కలిసి ఆమె నటిస్తున్న 'డెకాయిట్' సినిమా ప్రచార కార్యక్రమం ముంబైలో జరిగింది. అందులో భాగంగా మీడియా అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా స్పందించారు. "జీవితంలో అన్ని హద్దులు దాటేలా ప్రేమించే వ్యక్తి త్వరలోనే వస్తాడు. అప్పుడు ఏం జరుగుతుందో నేనే మీకు చెబుతాను" అంటూ ఆమె నవ్వుతూ సమాధానమిచ్చారు. షానీల్ డియో దర్శకత్వంలో సువిన్ ఎస్. సోమశేఖర్ నిర్మిస్తున్న 'డెకాయిట్' చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మృణాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మృణాల్ తన కెరీర్‌ను 'కుంకుమ్ భాగ్య' వంటి టెలివిజన్ సీరియళ్లతో ప్రారంభించారు. ఆ తర్వాత 'సూపర్ 30', 'జెర్సీ' వంటి హిందీ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, 'సీతారామం' చిత్రంలో ఆమె పోషించిన సీత పాత్రకు దేశవ్యాప్తంగా విశేష ప్రశంసలు దక్కాయి. ఇటీవల, నటుడు ధనుష్‌తో మృణాల్ డేటింగ్‌లో ఉన్నట్లు ఊహాగానాలు వస్తున్నాయి. ఓ కార్యక్రమంలో వీరిద్దరూ కలిసి కనిపించడంతో ఈ వార్తలు మరింత ఊపందుకున్నాయి. అయితే, ఈ రూమర్స్‌పై మృణాల్ గానీ, ధనుష్ గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.

# శూద్రులు కాదు దళితులు..


## ఆసక్తి రేకెత్తిస్తున్న 'ఫూలే' తెలుగు ట్రైలర్!




భారతదేశ చరిత్రలోనే అగ్రవర్ణాల ఆధిపత్యానికి ఎదురునిలిచి, అణగారిన వర్గాల కోసం, మహిళా విద్య కోసం పోరాడిన విప్లవమూర్తులు మహాత్మా జ్యోతిరావు ఫూలే మరియు సావిత్రీబాయి ఫూలే. ఈ దంపతుల జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనంత్ నారాయణ్ మహాదేవన్ తెరకెక్కించిన హిందీ చిత్రం 'ఫూలే'. హిందీలో ఇప్పటికే విడుదలై మంచి ఆదరణ పొందిన ఈ బయోపిక్‌ను ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన తెలుగు అఫీషియల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సుపథ క్రియేషన్స్ మరియు జీ స్టూడియోస్ సమర్పణలో డాక్టర్ పొన్నం రవిచంద్ర ఈ చిత్రాన్ని తెలుగులో నిర్మిస్తున్నారు. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. 19వ శతాబ్దంలో సమాజంలో వేళ్లూనుకుపోయిన కుల వివక్ష, అంటరానితనం మరియు మహిళలపై జరిగిన అణచివేతపై ఫూలే దంపతులు ఎలా తిరుగుబాటు చేశారనేది చాలా హృద్యంగా చూపించారు. "శూద్రులు కాదు.. దళితులు" అంటూ సాగే పవర్‌ఫుల్ డైలాగ్స్ ఈ ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్కామ్ 1992 ఫేమ్ ప్రతీక్ గాంధీ జ్యోతిరావు ఫూలే పాత్రలో పరకాయ ప్రవేశం చేయగా, పత్రలేఖ సావిత్రీబాయి ఫూలే పాత్రలో ఒదిగిపోయారు. విజువల్స్ మరియు ఆ కాలం నాటి పరిస్థితులను ప్రతిబింబించేలా చేసిన మేకింగ్ ట్రైలర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సినిమాకు చేతన్ కాతి తెలుగు సంభాషణలు అందించగా, ఎం.ఎం. శ్రీలేఖ సంగీత దర్శకత్వం వహించారు. పూర్ణాచారి మరియు శ్రీదేవి రెడ్డి తాంగెళ్ల అందించిన సాహిత్యం పాజిటివ్ వైబ్స్ కలిగిస్తోంది. సమాజంలో తీవ్రమైన వ్యతిరేకత మరియు అవమానాలు ఎదురైనా

# 'మైసా' నుంచి రష్మిక ఇంటెన్స్ లుక్..

## - పుట్టినరోజున పవర్‌ఫుల్ పోస్టర్!




నేషనల్ క్రష్ రష్మిక మందన్న పుట్టినరోజు సందర్భంగా ఆమె నటిస్తున్న కొత్త చిత్రం 'మైసా' నుంచి చిత్ర బృందం ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేసింది. రవింద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్న ఈ ఫీమేల్ ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామా నుంచి వచ్చిన ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పోస్టర్‌లో రష్మిక మునుపెన్నడూ చూడని అవతారంలో కనిపించారు. ముఖంపై గాయాలు, రక్తం, మట్టితో ఉన్నప్పటికీ.. ఆమె కళ్లలో మాత్రం బలమైన కసి, ఆగ్రహం కనిపిస్తున్నాయి. తన పాత్ర ఎంతటి భయానక పరిస్థితులను ఎదుర్కొందో ఈ లుక్ స్పష్టం చేస్తోంది. ఇంతకుముందు విడుదలైన ఫస్ట్ లుక్, టీజర్‌లు సినిమాపై అంచనాలను పెంచగా, ఈ కొత్త పోస్టర్ ఆ హైప్‌ను మరింత పెంచింది. గోండు తెగ ప్రజల సాంస్కృతిక నేపథ్యంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో రష్మిక ఒక బలమైన గోండు యువతి పాత్రలో కనిపించనున్నారు. భారీ యాక్షన్, భావోద్వేగాల కలబోతగా పాన్-ఇండియా స్థాయిలో అన్‌ఫార్ములా ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రేయాస్ పి కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జేక్స్ బిజోయ్ సంగీతం సమకూరుస్తున్నారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది.

# సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఆస్మాన్

శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్స్ పతాకంపై తొలి ప్రయత్నంగా 'ఆస్మాన్' పేరుతో ఓ చిత్రం రూపొందనున్నది. మేఘాంశ్ శ్రీహరి ఇందులో కథానాయకుడు. రామ్‌నందన్ దర్శకుడు. కొండారు వెంకటేశ్, శ్రీకాంత్ మన్నెం నిర్మాతలు. ఈ చిత్ర ప్రారంభోత్సవం శనివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సాయిదుర్గతేజ్ క్లాప్ ఇవ్వగా, సందీప్‌కిషన్ కెమెరా స్విచాన్ చేశారు. నిహారిక కొణిదెల స్క్రిప్ట్‌ని నిర్మాత, దర్శకులకు అందించారు.



చిత్ర దర్శకుడు రామ్‌నందన్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. ఇంకా హీరోలు విశ్వక్‌సేన్, రోషన్ కనకాల, తిరువీర్, నార్నె నితిన్, ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రామ్‌నందన్ అద్భుతమైన కథతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని, తాము బ్లాక్‌బస్టర్ కొట్టబోతున్నామని హీరో మేఘాంశ్ శ్రీహరి నమ్మకం వ్యక్తం చేశారు. మూడు షెడ్యూల్స్‌లో సినిమాను పూర్తి చేస్తామని, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా సినిమా రానున్నదని దర్శకుడు చెప్పారు. ఇంకా నిర్మాతలు కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: షోయబ్, సంగీతం: ప్రశాంత్ ఆర్.విహారి

# గంగాపురి లో రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం .

**విశేష స్పందన కనబరిచిన ప్రజలు**

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో.**

**నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్.**



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని రేనే హాస్పిటల్ వారి సహకారం తో మంథని మున్సిపల్ 4వ వార్డ్ కౌన్సిలర్ ఎరుకల స్రవంతిరమేష్ పేద ప్రజల కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పేద ప్రజలు హర్షించదగ్గ విషయం అంతేకాకుండా పేద ప్రజల కోసం చేసే ఇలాంటి కార్యక్రమాలను శ్రీధర్ బాబు కూడా అభినందిస్తారు వారికి ఉచిత వైద్య శిబిరంతో పాటు మందులు కూడా అందించాలని వైద్యులను అభినందించాలని స్రవంతి రమేష్ బాబును ప్రజలు కోరుతున్నారు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గంగాపురి లో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం లో బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో రెనె హాస్పిటల్ మేనేజర్ రాజాశ్రీను,ఇంచార్జి ఆర్ల శేఖర్, శ్యామ్ స్టాఫ్ ఈ కార్యక్రమంలో గంగపురిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అడవి ని తోడేస్తున్నారు.

**- అడవి నుంచి యధేచ్చగా మట్టి అక్రమ రవాణా...- లక్షల రూపాయల మట్టిని అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియా...**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్.**





మంథని ( ప్రశ్న న్యూస్) ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షల రూపాయల అడవి మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లో నిర్లక్ష్యం గా వ్యవరిస్తున్నారు అనుమతి లేకుండా అడవి లో ఎర్రమట్టి తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్టు వ్యవరిస్తున్న రెవెన్యూ అధికారులు ప్రజాప్రతి నిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెళ్ళువెత్తున్నాయి. మంథని మండల పరిధి లోని ఫారెస్ట్ గాడుదుల గండి శివ్వారం మొసల్ల అభయ్యారణ్యం సమీపంలో ఆదివారం అక్రమ మట్టి తరలింపునకు కొందరు మట్టి వ్యాపారులు ఎలాంటి అనుమతి లేకుండా వందలాది మట్టి ట్రాక్టర్ ట్రిప్పులు తరలిస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం స్పందించడం లేదు గత కొన్ని ఆదివారల నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న విషమం అధికారుల దృష్టికి పోయిన ట్రాక్టర్ లను సీజ్ చెయ్యకపోవడం పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం అర్థమవుతుంది. రెవెన్యూ అధికారుల తీరు మాములు ముడితే చాలు ఎన్ని ట్రిప్పులు ఎంతైనా ఎపుడైనా తరలించు కోవచ్చు అన్నట్లు వ్యవరిస్తున్నారు రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు ప్రకృతి సంపదను కాపాడకుండా అడవి వైపు కన్నెత్తి చూడడటం లేదు.అడవిలో మట్టి అక్రమంగా తరలిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన ఫారెస్ట్ అధికారులు, ,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవరిస్తుండటం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం మట్టి అక్రమ రవాణా పై ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించాలని ఇప్పటికైనా అడవి నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి అనుమతి లేకుండా ఆదివారం అడవి నుండి మట్టిని తరలించిన ట్రాక్టర్లను జెసిబిలను గుర్తించి తరలించిన మట్టిని గుర్తించి సీజ్ చేసి అక్రమ మట్టి తరలింపుకు అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశాడు.

# బంటుమిల్లి మండలంలో బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన**

**పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**



పెడన (ప్రశ్న న్యూస్) బంటుమిల్లి మండలం అనందరావుపేట గ్రామంలో బాబు జగజ్జీవన్ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ . ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. కులం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగజీవన్ రావు. పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు, ఉప ప్రధానిగా వ్యవహరించి నిర్వహించిన పదవులకు వన్నె తెచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని సొంతపార్టీ కార్యకర్తలే గుర్తిస్తలేరు...

**- ప్రజల చివాట్లపై దృష్టి మళ్లించడానికే బీఆర్ఎస్ ఆఫీస్‌లపై దాడులు**

**- ఊర్లలో తుపాకి రాముడికిచ్చే విలువ సీఎం రేవంత్‌రెడ్డికి లేదు**

**- మంత్రి శ్రీధర్ నాయకత్వంలోనే సీఎంను అవమానపర్చిండ్లు**

**- మూసీనది ప్రక్షాళన కాదు సీఎం మూతి..నోరు ప్రక్షాళన చేసుకోవాలే**

**- మీట్ ద ప్రెస్‌లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సొంత పార్టీ కార్యకర్తలే గుర్తించడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా పదేండ్ల సుపరిపాలన అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆఫీస్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రెండేళ్ల పాలనలో ప్రజల్లో ప్రభుత్వ విఫలాన్ని కప్పిపుచ్చుకోవడానికి, రేవంత్‌రెడ్డిని ప్రజలు చివాట్లు పెడుతున్న విషయంపై దృష్టి మళ్లించాలనే ఆనాడు హరీష్‌రావు, మహిపాల్‌రెడ్డి, కేసీఆర్ ఆఫీస్‌లపై దాడులకు పాల్పడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి సొంత పార్టీ నాయకులతో గౌరవించబడటానికి ప్రయత్నం చేయాలన్నారు. మంథనిలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ నాయకత్వంలో రేవంత్‌రెడ్డిని అవమానించిన తీరును ఇప్పటికి సమాజం మర్చిపోలేదన్నారు. ఈ ప్రాంతంలో కనీసం కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని గుర్తించకపోవడం విడ్డూరమని, ముందుగా కాంగ్రెస్సోళ్లు గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనాడు ఊర్లలోకి వచ్చి మాటలు చెప్పే తుపాకి రాముడి మాటలు వింటున్నరే తప్ప రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని, ఇప్పటికి ఇచ్చిన (హమీలు, గ్యారెంటీలు అమలు చేయలేదని, రైతు బందు, భరోసాలాంటి పథకాలను పట్టించుకోవడంలేదన్నారు. మంథనిలో స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ పనితీరు ఎంత నీచమైందో అర్థం చేసుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యే క్యాంపు కట్టించి ప్రారంభించిన శిలాఫలకాలను పీకేసి పక్కన పడేశారని, ప్రజలకు ఇచ్చిన హమీలు అమలు చేయడంలో మాత్రం శ్రద్ద చూపడం లేదని విమర్శించారు. కేవలం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, ప్రశ్నించే వారిపై కేసు పెట్టడం, హైడ్రా పేరుతో ఇండ్లను కూల్చివేయడం తప్ప చేసిందేమి లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు డబ్బులు ఇవ్వమంటే నా దగ్గర ఒక్క పైసా లేదని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు మూసీ నది ప్రక్షాళన చేస్తా ఫోర్ట్ సిటి కడుతా లక్ష కోట్లు పెడుతా అంటూ గొప్ప చెప్పుతున్నాడని, ముందుగా నీ మూతీ నోరు ప్రక్షాళన చేసుకోవాలని ఆయన అన్నారు. పదేండ్లు గొప్పగా పరిపాలన చేసిన కేసీఆర్ కాంగ్రెస్సోళ్లు కండ్లు మూసుకుని ఆలోచిస్తే ఆయనే కనిపిస్తాడని, ఆయన మాటలే వినిపిస్తాయని అన్నారు. సంపాదన సృష్టించడం కాదు ధ్వంసం చేస్తుండ్లని, అన్ని వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఆయన మంత్రి వర్గం ఒక దండుపాళ్యం బ్యాచ్‌లా వ్యవహరిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు.

# జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**ఎమ్మెల్యే రోషన్ కుమార్**



తుని (ప్రశ్నన్యూస్)భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే సొంగా కుమార్ పాల్గొన్నారు ఆదివారం స్థానిక సిప్రియన్ పేట మరియు ఫైర్ సెంటర్లలో జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసే నివాళులర్పించారు ఉత్తమ పార్లమెంటేరియన్ గా 50 సంవత్సరాలు ఎంపీగా 32 సంవత్సరాలు పైగా కేంద్రమంత్రిగా సమర్థవంతంగా పదవులు నిర్వహించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని యం ఎల్ ఎ సొంగా రోషన్ కుమార్ కొనియాడారు ఈ సందర్భంగా కేక్ ని కట్ చేసి వేడుక జరుపు కున్నారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జనసేన పార్టీకి జనసైనికులు, వీర మహిళలు బలం

**ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు**

**అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడే తత్వం జన సైనికులు, వీర మహిళల్లో ఉంది**



ఏలూరు(ప్రశ్న న్యూస్) జనసేన పార్టీకి జన సైనికులు, వీర మహిళలు అసలైన బలమని, వారి కృషితోనే పార్టీ పటిష్టంగా ఉందని ఏపీఎస్ఆర్టీసీ జోన్ 2 చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన విషయాలు చర్చించుటకై ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సన్నధమై ఉండాలని సూచించారు. జనసైనికులు అభిమతం మేరకే జనసేన పార్టీ ముందుకు సాగుతుందన్నారు. మనం అధికారంలో ఉన్న, లేకున్నా, ప్రజల కోసం పోరాడే జనసైనికులు, వీర మహిళలు ఉన్న ఏకైక పార్టీ జనసేన పార్టీ మాత్రమే అని అన్నారు. ఏలూరులో సైనికులు జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగించాలని, ఎన్డీఏ కూటమికి అంకితభావంతో కట్టుబడి పని చేయాలన్నారు. 50 డివిజన్ లోను పోటీ చేసే శక్తిని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు సమాయత్తం చేసుకోవాలి. రాబోయే రోజుల్లో ఏలూరు జనసేన పార్టీలో పలు కమిటీలను వేయనున్నామని, దానికి ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు వీరంకి పండు, కార్పోరేటర్లు కోయ సత్తిబాబు, పొలిమేర దాసు, నగర అధ్యక్షులు వీరంకి పండు, గౌరవ అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జీలు, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి నుంచి అభివృద్ధి పాఠాలు నేర్చుకునే స్థితిలో కూటమి ప్రభుత్వం లేదు

**సీఆర్డీఏ పరిధిని తెలిపే మ్యాప్ చూస్తే చంద్ర బాబు విజన్ ఏంటో జ.మో.రె.కి అర్థమవ్వాలి**

**బిల్లు తీర్మానం మధ్య వ్యత్యాసాలను జగన్ భజన బృందం గ్రహించాలి**



మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లా అభివృద్ధికి 2015లో 11 సంవత్సరాల క్రితమే నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. 2015 సెప్టెంబర్ 22వ తేదీన జీవో నెం.207 ద్వారా సీఆర్డీఏ(క్యాపిటల్ రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ) రూపకల్పన చేసి ఈ ప్రాంత అభివృద్ధికి చంద్రబాబు బీజం వేశారని పేర్కొన్నారు. ఏపీ సీఆర్డీఏ పరిది మ్యాప్ చూస్తే జగన్మోహన్ రెడ్డికి చంద్రబాబు నాయుడు విజన్ ఏంటో అర్థమవుతుందని మండిపడ్డారు. ఈరోజు జ.మో.రె దగ్గర అభివృద్ధి పాఠాలు నేర్చుకునే పరిస్థితిలో కూటమి ప్రభుత్వం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర అభివృద్ధి అంటే జగన్ రెడ్డికి నవ్వులాటలా ఉందని ఎద్దేవా చేశారు.

**సీఆర్డీఏ పరిధి మ్యాప్ చూస్తే జగన్ అభివృద్ధి పాఠాలు చెప్పరు.**

“2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత అన్ని ప్రాంతాల అభివృద్ధికి అప్పుడే చంద్ర బాబు నాయుడు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల ఆమోదంతోనే అమరావతి రాజధానిగా ప్రతిపాదించాం. 2015లోనే ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలోని విజయవాడ, మచిలీపట్నం తదితర ప్రధాన నగరాల అభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించారు. “2015 సెప్టెంబర్ 22వ తేదీన జీవో నెం.207 ద్వారా సీఆర్డీఏ యాక్ట్ రూపొందించాం. సీఆర్డీఏ పరిధిని మచిలీపట్నం దగ్గర ఉండే మోపిదేవి, ఘంటశాల, చల్లపల్లి నుండి మొదలుకొని పామర్రు, గుడివాడ నూజివీడు, మైలవరం, కొండపల్లి అటు జగ్గయపేట వరకు మరియు ఇటు గుంటురు దాటి ఎడ్లపాడు, ఫిరంగిపురం వరకు నిర్ధారించడం జరిగింది. అతి త్వరలోనే ప్రపంచ స్థాయి రాజధాని మన అమరావతి నిలుస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు నిన్న సమీక్షలో తెలియజేయడం రాష్ట్ర ప్రజలకు మరింత ఆనంద కలిగించిందని వ్యాఖ్యానించారు.

# కిడ్నీ మార్పిడి బాధితురాలిని పరామర్శించిన: ఎమ్మెల్యే గౌతు శిరిష



పలాస (ప్రశ్న న్యూస్) ఇటీవల కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రిలో మొట్టమొదటి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న హేమశ్రీని పలాస ఎమ్మెల్యే గౌతు శిరిష నేడు పరామర్శించారు. ఆస్పత్రికి వెళ్లిన ఎమ్మెల్యే, హేమశ్రీ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న తీరును వైద్యులతో చర్చించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు:** ఆస్పత్రి నుండి డిస్చార్జ్ అయిన తర్వాత కూడా ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సూచనలు ఖచ్చితంగా పాటించాలని హేమశ్రీకి సూచించారు. బాధితురాలికి ఆమె కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రిలో మొట్టమొదటి కిడ్నీ మార్పిడి విజయవంతం కావడం ఈ ప్రాంత ప్రజలకు ఒక గొప్ప శుభపరిణామమని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న రేషన్

## ఇతర రాష్ట్రాలకు మన బియ్యం తరలింపు

- పోలీస్ దాడులు జరుగుతున్నా ఆగని అక్రమ బియ్యం రవాణా
- షెడ్ల పేరుతో నిత్యం రేషన్ బియ్యం అక్రమ దందాలు
- ప్రజల వద్ద కిలోకు రూ.12 చొప్పున కొని దళారులకు రూ.24కి విక్రయం
- అధికారుల కన్నుసైగల్లో అక్రమ రవాణా

పేదల ఆకలి తీర్చాల్సిన రేషన్ బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నది. కొందరు సెట్లు వ్యాపారులు మాఫియాగా ఏర్పడి వివిధ మార్గాల్లో రవాణా చేస్తూ సొమ్ముచేసుకోవడం పరిపాటిగా మారింది. స్పెషల్ ఆపరేషన్ టీం అధికారులు, పోలీస్ అధికారులు దాడులు చేస్తూ నిత్యం ఎక్కడో ఒకచోట పట్టుకుంటున్నా.. దందాకు మాత్రం బ్రేక్ పడడం లేదు. స్థానిక అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల సహాయ సహకారాలతోనే కొంతమంది దళారులు ఈ వ్యాపారం యథేచ్ఛగా సాగిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.








హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆహారం కొరత లేకుండా ప్రతి నెల రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్ల ద్వారా అందిస్తోంది. కానీ కొందరు స్థానిక అధికారుల అండదండలు, రాజకీయ నాయకుల సహాయ సహకారాలతోనే కొంతమంది దళారులు పీడీఎస్ బియ్యం అక్రమ దందా కొనసాగిస్తున్నారు. ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదోవ పట్టించి తమ లాభాలను దండుకుంటున్నారు. గతంలో రేషన్ బియ్యం దందా కొందరు రేషన్ డీలర్ల కనుసైగల్లోనే నడిచేదనే చర్చ జరిగింది. కానీ ఇప్పుడు అధికారుల కనుసైగల్లో ఈ దందా అంతా రాజకీయ నాయకుల అండదండలతో కొంతమంది దళారులు ఈ వ్యాపారం యదేచ్ఛగా సాగుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

### ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యం..

రేషన్ దందా అంతా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, సిద్దిపేట్ జిల్లాలలోని వివిధ ప్రాంతాల నుంచి, సరిహద్దులలో ఉన్న గ్రామాల నుంచి గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు ఈ అక్రమ రేషన్ బియ్యం జోరుగా తరలింపు జరుగుతుందని అధికారులకు తెలిసిన చూసి చూడనట్టుగా వ్యవహారిస్తున్నారంటే ఏదో మతలబ్ ఉందని పలువురు అనుకుంటున్నా కూడా ప్రస్తుతం రేషన్ బియ్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలు కేరాఫ్ అడ్రస్ గా మారిందని సంబంధిత శాఖ అధికారులకు భారీ మెత్తంలో ముడుపులు అందుతున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

### రేషన్ దందా ఇలా..

ప్రభుత్వం ప్రజలకు అందించే రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారుల ద్వారా ప్రతినెలా పంపిణీ చేస్తారు. అయితే సివిల్ సప్లై అధికారులు ఆ రేషన్ షాపుల కార్డులను బట్టి ఏ షాపునకు ఎంత రేషన్ బియ్యం అందించాలో షాపులకు గోదాంలలో కాంట వేసి లారీల ద్వారా డీలర్లకు అందజేస్తారు. అయితే ఈ రేషన్ బియ్యాన్ని అవసరం ఉన్న కార్డుదారులకు డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. రేషన్ బియ్యాన్ని కార్డు ఉన్న వాళ్లంతా రేషన్ బియ్యం తీసుకోకపోవడం, అలాగే రేషన్ బియ్యం తినలేనివారు బియ్యాన్ని ఇంటింటికి వచ్చి బియ్యం తీసుకెళ్లే వారికి రూ.8 నుంచి రూ.10కు విక్రయిస్తారు. అయితే డీలర్లకు ప్రతినెలా ఎంత కోటా సరిపోతుందో ముందస్తుగానే గుర్తించడంతో ఆ మిగులు బియ్యాన్ని రేషన్ షాపులకు రాకుండానే డీలర్లు గోదాం వద్ద ఉన్న అధికారులను మెయింటైన్ చేసి అక్కడే నిల్వ చేసి లారీల ద్వారా రాత్రివేళల్లో ఇతర రాష్ట్రాలకు, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం.

### వాహనాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.?

ప్రతిరోజు ఉదయం, రాత్రి సమయాలలో బియ్యం లోడుతో వెళు _న్న ఆటోలు, బొలెరో, డీసీఎంలు లారీల వాహనాలపై సంబంధిత శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ రేషన్ బియ్యం తందా జరుగుతున్న రైస్ మిల్లకు నిల్వ చేసే షెడ్ల కోసం పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు మౌనం వహించడం వెనక లంచాలే కారణమన్న ఆరోపణలు నిలిపిస్తున్నాయి. రేషన్ బియ్యం దందాలో సివిల్ సప్లై అధికారుల హస్తం పూర్తిగా ఉంది అని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# తిరుమల కొండపై భక్తుల రద్దీ


## - శిలాతోరణం వరకు క్యూలైన్లు



తిరుమల (ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం నాడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు బారులు తీరాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ విడుదల చేసిన వివరాల ప్రకారం, శనివారం (ఏప్రిల్ 4) ఒక్కరోజే 80,841 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 33,559 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.45 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తూ, క్యూలైన్లలోని వారికి తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# హర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ కు ట్రంప్ హెచ్చరిక

## - తీవ్ర పరిణామాలు తప్పవంటూ సోషల్ మీడియాలో పోస్ట్




న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. హర్మ్యూజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు నేరుగా, కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మ్యూజ్ ను ఇప్పటికైనా తెరవకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. “ఇరాన్‌లో మంగళవారం నాడు పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే రెండూ ఒకేసారి ఉంటాయి. అలాంటిది ఎప్పుడూ చూసి ఉండరు” అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. “హర్మ్యూజ్ జలసంధిని తెరవండి, లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారు. మీరే చూస్తారు” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఇరాన్ కు ట్రంప్ 48 గంటల డెడ్ లైన్ విధించిన సంగతి తెలిసిందే.అయితే, ట్రంప్ దూకుడు వైఖరిపై సొంత దేశంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ యుద్ధం వల్ల దేశం మరో సుదీర్ఘకాల సంక్షోభంలోకి జారుకుంటోందని మేరీల్యాండ్ గవర్నర్ వెస్ మూర్ ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఎస్ న్యూస్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, “మనం ప్రమాదకరంగా మరో శాశ్వత యుద్ధంలోకి వెళుతున్నాం. అసలు మన లక్ష్యం ఏంటో, ఏ లక్ష్యం సాధిస్తే విజయం అనాలో ఎవరికీ స్పష్టత లేదు” అని అన్నారు. ఈ యుద్ధం వల్లే గ్యాస్ ధరలు డాలర్‌కు పైగా పెరిగాయని, ఇది ప్రజలపై భారం మోపుతోందని ఆయన తెలిపారు. మరోవైపు, అమెరికా బలగాలకు సేవలందించే క్యాథలిక్ చాప్లిన్‌ల పర్యవేక్షకుడు, ఆర్చ్‌బిషప్ తిమోతి బ్రోగ్లియో ఈ యుద్ధానికి నైతిక సమర్థన లేదని స్పష్టం చేశారు. “ధర్మబద్ధమైన యుద్ధ సిద్ధాంతం (జస్ట్ వార్ థియరీ) ప్రకారం ఇది సరైంది కాదు. ముప్పు పూర్తిగా ఏర్పడక ముందే మనం స్పందిస్తున్నాం” అని అన్నారు. ఈ ఘర్షణలో అమాయక పౌరులు, సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధానికి మతపరమైన రంగు పులమడం సరికాదని, ఏసు ప్రభువు శాంతి సందేశాన్ని ఇచ్చారని గుర్తుచేశారు.

# ఇరాన్‌లో రికార్డు స్థాయి ఇంటర్నెట్ షట్‌డౌన్

## - ప్రజలకు బయటి ప్రపంచంతో సంబంధాలు కట్!



టెహ్రాన్ (ప్రశ్న న్యూస్) టెహ్రాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ సంయుక్తంగా సైనిక దాడులు ప్రారంభించిన తర్వాత ఇరాన్‌లో విధించిన దేశవ్యాప్త ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్ ఐదో వారంలోకి ప్రవేశించింది. ఇది ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన జాతీయ స్థాయి ఇంటర్నెట్ షట్‌డౌన్‌గా రికార్డు సృష్టించిందని డిజిటల్ మానిటరింగ్ సంస్థ 'నెట్‌బ్లాక్స్' ఆదివారం వెల్లడించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో నెట్‌బ్లాక్స్ చేసిన పోస్ట్ ప్రకారం, ఈ షట్‌డౌన్ వరుసగా 37 రోజులుగా (864 గంటలకు పైగా) కొనసాగుతోంది. ఇంతటి తీవ్రతతో, ఇంత సుదీర్ఘకాలం పాటు కొనసాగిన ఘటన చరిత్రలో ఇదే మొదటిదని పేర్కొంది. గతంలో మయన్మార్, సూడాన్, కశ్మీర్ వంటి ప్రాంతాల్లో అంతరాయాలతో కూడిన లేదా ప్రాంతీయ షట్‌డౌన్‌లు ఉన్నప్పటికీ, సాధారణ ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ఒక దేశం ఇంతకాలం పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఉండటం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ బ్లాక్‌అవుట్‌తో ఇరాన్ ప్రజలు ప్రపంచ ఇంటర్నెట్‌కు పూర్తిగా దూరమయ్యారు. ప్రభుత్వం ఎంపిక చేసిన వారికి మాత్రమే యాక్సెస్ ఇచ్చే 'వైట్‌లిస్టింగ్' విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతరం ఇరాన్‌లోని లక్ష్యాలపై క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా పొరుగున ఉన్న గల్ఫ్ దేశాల్లోని వారి స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగుతోంది. ఈ ఘర్షణల నేపథ్యంలో, ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలైన వీపీఎన్, శాటిలైట్ కనెక్షన్లను కూడా ఉపయోగించకుండా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించకపోవడంతో, ఇంటర్నెట్‌ను ఎప్పుడు పునరుద్ధరిస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేదు

# మేడ్చల్ సర్కిల్ అధికారుల వివక్ష

- పేదల షెడ్ల తొలగింపు, బడాబాబుల అక్రమ నిర్మాణాలకు అండ.?
- నిజాయితీగా పన్నులు కడుతున్న సామాన్యుడికి శాపం
- చట్టాలను పట్టించుకోని వారికి వరం
- లంచాలు ఇవ్వరని పేదల బతుకుదెరువుపై వేటు
- అక్రమ నిర్మాణాలపై చూసీచూడనట్లు వ్యవహారం
- చట్టం అందరికీ సమానంగా ఉండదా.?



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (జీహెచ్ఎంసీ) పరిధిలోని మేడ్చల్ సర్కిల్ అధికారుల వివక్షా పూరిత వైఖరిపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పేద ప్రజలు ఆశ్రయం కోసం వేసుకున్న చిన్నపాటి షెడ్లను అధికారులు నిర్దాక్షిణ్యంగా తొలగిస్తుంటే,







మరోవైపు బడా బాబులు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భారీ భవంతులను మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ?పట్టణంలోని ప్రధాన వీధిలో పేద కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న షెడ్లను అధికారులు కూల్చివేసిన దృశ్యాలు ఒక పక్క కనిపిస్తుంటే, మరో పక్క అనుమతులు లేని కొత్త నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదు. ఇది ప్రభుత్వ భూములను, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని స్థానికులు వాపోతున్నారు.

### పేదల బతుకుదెరువుపై వేటు..

ప్రధాన రహదారి పక్కన పేద ప్రజలు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక షెడ్లను అధికారులు ఎటువంటి కనికరం లేకుండా కూల్చివేశారు. కూల్చివేత అనంతరం అక్కడ దుకాణాలు, వస్తువులు, తెగిపడిన విద్యుత్ తీగలు అన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. తమకున్న కొద్దిపాటి సామాన్లను కన్నీళ్లతో సర్దుకుంటున్న ఒక మహిళా వ్యాపారి ఆవేదన, ఆ వర్గాల అభద్రతను ప్రతిబింబిస్తోంది.

### అక్రమ నిర్మాణాలపై చూసీచూడనట్లు..

మేడ్చల్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో అనుమతులు లేవనే ఆరోపణలు ఉన్నప్పటికీ, బహుళ భవన నిర్మాణం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. కాంక్రీట్, స్టీల్ వంటి యంత్రాలతో పనులు వేగంగా జరుగుతున్నాయి. పేదల షెడ్లపై కఠినంగా వ్యవహరించిన అధికారులు, ఈ భారీ నిర్మాణ స్థలాన్ని సందర్శించినట్లు గానీ, కనీసం నోటీసులు జారీ చేసినట్లు గానీ ఎలాంటి ఆనవాళ్లు లేవు.

### ద్వంద్వ వైఖరి..

మేడ్చల్ సర్కిల్ అధికారులు పేద ప్రజలపై మాత్రమే ప్రతాపం



చూపుతున్నారని, పెద్దవాళ్ల అక్రమ నిర్మాణాలను మాత్రం పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల తీరు వివక్షపూరితంగా ఉందని, పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా అందరికీ సమానంగా చట్టాలు వర్తించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### చట్టం అందరికీ సమానంగా ఉండాలి..

జీహెచ్ఎంసీ అధికారులు ఇలాంటి వివక్షాపూరిత వైఖరిని ప్రదర్శించడం ఆందోళన కలిగిస్తోంది. చట్టం అందరికీ సమానంగా ఉండాలి, పేదవాడు కూడా గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉండాలి. అధికారులు పెద్దవాళ్ల అక్రమ నిర్మాణాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలి. లేదంటే, ప్రజలలో ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588